


# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

వైఎస్ఆర్ కడప

శుక్రవారం 29 ఆగస్టు 2025

పేజీలు - 08


## ప్రారంభమైన మెగా డీఎస్సీ

# సర్టిఫికెట్ల పరిశీలన

**ఎస్వీ ఇంజనీరింగ్ కళాశాలలో కట్టుదిట్టమైన ఏర్పాట్లు**

**విధుల్లో 17 టీములు, 30 మంది వాలంటీర్లు**

**వెరిఫికేషన్ కార్యక్రమాన్ని పరిశీలించిన ఎమ్మెల్సీ రాంగోపాల్ రెడ్డి**



**కడప ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** మెగా డి.యస్.సి.-2025 సర్టిఫికెట్ల పరిశీలన కార్యక్రమం ప్రారంభమైంది. కడప నగరం ఎస్.వి ఇంజనీరింగ్ కళాశాలలో జిల్లా విద్యాశాఖ అధికారి శంషుద్దీన్ అధ్యక్షతన సర్టిఫికెట్ల వెరిఫికేషన్ కార్యక్రమానికి కట్టుదిట్టమైన భద్రత ఏర్పాటు చేశారు.సర్టిఫికెట్ల పరిశీలనకు ఒక్కో టీముకు 50 మంది చొప్పున 17 టీంలను ఏర్పాటు చేశారు. అలాగే 30 మంది వాలంటీర్లు కూడా అందుబాటులో ఉండేలా విద్యాశాఖ చర్యలు చేపట్టింది. ప్రధానంగా వెరిఫికేషన్‌కు సంబంధించి విద్యాశాఖ, రెవిన్యూ అధికారులు, దాదాపుగా 68 మందితో17 టీములతో పాటు 30 మంది వాలంటీర్లు అందుబాటులో ఉండి పరిశీలన కార్యక్రమంలో ..మిగతా 2పేజీలో

## రేస్‌లో ముందున్న..

# సీఎం సురేష్

**రంజుగా టీడీపీ జిల్లా అధ్యక్షుడి ఎంపిక**





**శ్రీనివాసరెడ్డికి అడ్డంకిగా జోడుపదవుల నిర్ణయం**

**ఇదే విషయాన్ని త్రిసభ్య కమిటీ ముందు ప్రస్తావించిన నేతలు**

**అయినా తనకే అవకాశం లభిస్తుందన్న నమ్మకంతో వాసు**

**అనూహ్యంగా తెరపైకి వచ్చిన సీఎం సురేష్ నాయుడు**

**ఆర్థిక..అంగబలం కారణంగా అధిష్టానం మొగ్గు**

**సోదరుడికి మద్దతుగా రంగంలోకి దిగిన ఎంపీ సీఎం రమేష్**

**సీనియర్లను హ్యాండిల్ చేయడంలో భూపేష్‌కు వయస్సు అడ్డు?**

కడప బ్యూరో - మేజర్‌న్యూస్

తెలుగుదేశం పార్టీ కడప జిల్లా అధ్యక్షుడి ఎంపిక రసవత్తరంగా మారింది. పోటీ తీవ్రంగానే ఉంది. ప్రొద్దుటూరు టీడీపీ నాయకుడు సీఎం సురేష్ నాయుడి పేరు ప్రముఖంగా వినిపిస్తోంది. అర్థిక, అంగబలం పుష్కలంగా ఉండటంతో అధిష్టానం ఆయనవైపు మొగ్గుచూపుతోందని సమాచారం. ప్రస్తుత అధ్యక్షుడు, పొలిట్ బ్యూరో సభ్యుడు రెడ్డెప్పగారి శ్రీనివాసరెడ్డి(వాసు) తనకు మరో అవకాశం ఇవ్వాలని కోరుతున్నా జోడుపదవుల కారణంగా అధినేత చంద్రబాబు పునరాలోచిస్తున్నట్లు తెలుస్తోంది. జిల్లా నేతలు కూడా ఇదే కారణంతో వాసును తెరవెనుక వ్యతిరేకిస్తూ పావులు కదుపుతున్నారు. త్రిసభ్య కమిటీ దృష్టికి ఈ విషయాన్ని బలంగా తీసుకెళ్ళారు. అదేవిధంగా జమ్మలమడుగు నియోజక వర్గ ఇంఛార్జిగా కొనసాగుతున్న సి. భూపేష్ సుబ్బరామి రెడ్డి కూడా అవకాశం కోసం ఎదురు చూస్తున్నారు. దీంతో ఈ ముగ్గురి మధ్య బలమైన పోటీ కనిపిస్తోంది. మరోవైపు సురేష్ నాయుడు కోసం ఆయన సోదరుడు అనకాపల్లి ఎంపీ సీఎం రమేష్ రంగంలోకి దిగినట్లు తెలుస్తోంది. అధినేత బాబుతోను ఆయన కలిసే అవకాశం ఉన్నట్లు సమాచారం. నేడో..రేపో అధ్యక్షుడిని అధినేత బాబు ప్రకటంచే అవకాశం ఉంది. మిగతా 2పేజీలో..

## పులివెందుల మున్సిపాలిటీలో...

# వైసీపీకి టీడీపీ ఝలక్



**పార్టీకోసం పని చేసేవారికే ప్రాధాన్యత**

**పార్టీ కండువా కప్పి ఆహ్వానించిన పులివెందుల టిడిపి నియోజకవర్గ ఇన్‌చార్జ్ బీటెక్ రవి**

3లో

## వినాయకుడి ఆశీస్సులు

# ప్రజలందరికీ అందాలి

**కడప నియోజవర్గ ఎమ్మెల్యే మాధవి రెడ్డి, కడప జిల్లా ఇన్చార్జి శ్రీనివాస్ రెడ్డి**



2లో

## నిరుద్యోగ యువత పారిశ్రామికంగా

# ముందడుగు వేయాలి

**జిల్లా పరిశ్రమల కేంద్రం అసిస్టెంట్ డైరెక్టర్ శ్రీనివాసరెడ్డి**




2లో

## ఎరువుల దుకాణాలపై....

# విజిలెన్స్ దాడులు

**అధిక ధరలకు విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవని, వారి లైసెన్సులు రద్దు చేస్తాం**

**జిల్లా వ్యవసాయ అధికారి చంద్రనాయక్**



2లో

# రేస్‌లో ముందున్న సీఎం సురేష్?

(మొదటి పేజీ తరువాయి)

పార్లమెంటు నియోజక వర్గాల(జిల్లా) అధ్యక్షుల ఎంపికకు టీడీపీ అధిష్టానం కసరత్తు పూర్తి చేసింది. ఆ పార్టీ అధినేత, సీఎం చంద్రబాబునాయుడు ఈ విషయాన్ని ఇప్పటికే ప్రకటించారు. కాగా ప్రక్రియలో భాగంగా జిల్లాల వారీ ప్రత్యేక కమిటీలను ఏర్పాటు చేసి ఈనెల 24 నుంచి 26 వరకు రాష్ట్ర వ్యాప్తంగా సమావేశాలు నిర్వహించి పార్టీ శ్రేణుల అభిప్రాయాలను సేకరించింది. అందులో భాగంగా ఈనెల 25న కడపలో త్రిసభ్య కమిటీ సభ్యులైన జోనల్ ఇన్‌చార్జి బీదా రవిచంద్ర, ఎమ్మిగనూరు ఎమ్మెల్యే బీవీ జయ నాగేశ్వరరెడ్డి, కమ్మ కార్పొరేషన్ చైర్మన్ నాదెండ్ల బ్రహ్మ చౌదరి పర్యటించారు. ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు. జిల్లా అధ్యక్షుడితో పాటు కమిటీలోని ప్రధాన కార్యదర్శి, కార్యదర్శి, అనుబంధ సంఘాల అధ్యక్ష పదవులకు ప్రతిపాదనలు స్వీకరించారు. ఈ సమావేశానికి ఎమ్మెల్యేలు, మాజీ ఎమ్మెల్యేలు, మాజీ ఎమ్మెల్సీలు, జిల్లా సీనియర్ నాయకులు హాజరయ్యారు. ప్రస్తుతం జిల్లా అధ్యక్షుడిగా కొనసాగుతున్న రెడ్డెప్పగారి శ్రీనివాసరెడ్డి(వాసు)తో పాటు బి.హరిప్రసాద్, ఎస్.గోవర్ధన్‌రెడ్డి, సి.భూపేష్ సుబ్బరామిరెడ్డి, బద్వేల్ రితేష్‌రెడ్డి, పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి సీఎం సురేష్ నాయుడులు జిల్లా అధ్యక్ష స్థానాన్ని కోరినట్లు తెలుస్తోంది. ఇప్పటి వరకు పార్టీని జిల్లాలో సమర్థవంతంగా నడిపానని, అన్ని ఎన్నికల్లో మంచి ఫలితాలు సాధించామని, తనకు మరోసారి అవకాశం ఇవ్వాలని శ్రీనివాసరెడ్డి కోరినట్లు తెలుస్తోంది. అయితే తమకు ఒక్క ఛాన్స్ ఇవ్వాలని ఇతరలు నేరుగా త్రిసభ్య కమిటీ నేతలకు ప్రతిపాదించినట్లు సమాచారం. వీరితో పాటు ఎమ్మెల్యేలు, ఇతర సీనియర్ నాయకుల వ్యక్తిగత అభిప్రాయాన్ని కూడా బీద నేతృత్వంలోని కమిటీ సభ్యులు సేకరించారు. వీటిని క్రోడీకరించి పార్టీ అధినేత, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు నివేదిక అందించారు. దాన్ని పరిశీలించి వచ్చే నెల 3లోపు జిల్లా కమిటీని అధిష్టానం ప్రకటించే అవకాశం ఉంది. ఇప్పటికే పార్లమెంటు అధ్యక్షుల ఎంపిక పూర్తయిందని, రాష్ట్ర కమిటీ కూర్పు జరుగుతోందని గురువారం అధినేత బాబు స్పష్టం చేశారు.

కాగా కడప జిల్లా అధ్యక్ష స్థానం కోసం అనూహ్యంగా పోటీ నెలకొంది. ప్రస్తుత అధ్యక్షుడు శ్రీనివాసరెడ్డి మరో అవకాశాన్ని కోరుతున్నా జోడుపదవులు ఆయనకు అడ్డంకిగా మారాయి. ప్రస్తుతం ఆయన జిల్లా అధ్యక్షుడిగా ఉంటూనే పార్టీ అత్యున్నత నిర్ణయాత్మక పొలిట్‌బ్యూరో సభ్యుడిగా కొనసాగుతున్నారు. అదేవిధంగా ఆయన సతీమణి ఆర్.మాధవీరెడ్డి కడప ఎమ్మెల్యేగా, ప్రభుత్వ విప్‌గా కొనసాగుతున్నారు. ఒక కుటుంబానికి ఒకేపదవి అనే విధానాన్ని ఆ పార్టీ అధిష్టానం గతంలోనే ప్రకటించింది. ఈ విషయాన్నే ఆయన వ్యతిరేకులు గుర్తు చేస్తున్నారు. పలువురు కీలక నేతలు త్రిసభ్య కమిటీ సభ్యులతోనూ ప్రస్తావించినట్లు తెలుస్తోంది. దీంతో అధిష్టానం పునరాలోచనలో పడింది. అయితే కొన్ని సందర్భాల్లో మాత్రం అధిష్టానం కుటుంబానికి ఒకే పదవి అనే విధానాన్ని పక్కన పెట్టడం జరుగుతూనే ఉంది. ఒకవేళ ఆయనను తప్పిస్తే జిల్లాలో సమర్థుడైన ఆర్థిక వనరులు పుష్కలంగా ఉండే మరో నేత అవసరం. భూపేష్, రితేష్‌లు యువనేతలు. సీనియర్లను హ్యాండిల్ చేయడంలో కొంత వయస్సు అడ్డు వస్తుందనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. ఈ క్రమంలో సీఎం సురేష్ నాయుడు వైపు అధిష్టానం మొగ్గుచూపుతున్నట్లు సమాచారం. ఆర్థిక, అంగబలం ఉన్న ఆయనను ఎంపిక చేస్తే బాగుంటుందన్న ఆలోచనలో అధినేత చంద్రబాబు ఉన్నట్లు పార్టీ వర్గాలు చెబుతున్నాయి. ఈయన ప్రస్తుతం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శిగా కొనసాగుతున్నారు. ముగిసిన అసెంబ్లీ ఎన్నికల్లో ప్రొద్దుటూరు అసెంబ్లీ టిక్కెట్‌ను ఆశించారు. అయితే తనకు మరోసారి అవకాశం దక్కుతుందని శ్రీనివాసరెడ్డి గట్టి నమ్మకంతో ఉన్నారు.

**ఎంపీ సీఎం రమేష్ ఒత్తిడి?..**

తన సోదరుడు సీఎం సురేష్ నాయుడుకు టీడీపీ జిల్లా సారథ్యం సాధించేందుకు అనకాలపల్లి ఎంపీ సీఎం రమేష్ నాయుడు రంగంలోకి దిగినట్లు తెలుస్తోంది. ఎంతో కీలకమైన జిల్లా అధ్యక్ష పీఠంపై తన సోదరుడిని కూర్చోపెడితే జిల్లాపై పట్టు సాధించవచ్చని ఆయన భావిస్తున్నారు. దీంతో ఆయన టీడీపీ అధిష్టానం పెద్దలతో టచ్‌లోకి వెళ్ళినట్లు సమాచారం. నేడో రేపో అధినేత బాబుతోను కలిసే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. ఇప్పటికే జిల్లాలోని కొంతమంది ముఖ్య నేతలకు ఆయనే స్వయంగా ఫోన్ చేసి తన సోదరుడిని బలపరచాలని కోరినట్లు ప్రచారం జరుగుతోంది. సీఎం సురేష్ నాయుడుకు మెజారిటీ నేతలు మద్దతిస్తున్నా.. కొద్ది నెలల క్రితం జరిగిన పవర్‌ప్లాంట్ వివాదాలతో ఒకరిద్దరు నేతలు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు. ఏదిఏమైనప్పటికీ కడప జిల్లా అధ్యక్షస్థానం హాట్‌గా మారింది. దీనిపై అధినేత ప్రత్యేక దృష్టి పెట్టినట్లు తెలుస్తోంది.

## వినాయకుడి ఆశీస్సులు ప్రజలందరికీ అందాలి

**కడప క్రైమ్ మేజర్‌న్యూస్ :** కడప నగరంలోని ఆర్‌విఎస్‌ఆర్ నగర్‌లో ఏర్పాటు చేసిన వినాయక మండపంను బుధవారం కమిటీ సభ్యుల ఆహ్వానం మేరకు కడప నియోజకవర్గ ఎమ్మెల్యే మాధవి రెడ్డి, కడప జిల్లా ఇన్చార్జి శ్రీని వాస్ రెడ్డి సందర్శించి గణనాథునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు, పూజారు లు వీరికి తీర్థ ప్రసాదాలు అందించారు, అనంతరం వీరిద్దరిని ఆర్‌విఎస్‌ఆర్ వినాయక మండపం కమిటీ సభ్యులు శాలువాలతో గజమాల వేసి సత్కరించారు, ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గణనాథుని కరుణాకటాక్షాలతో ప్రజలందరూ సుభిక్షంగా, సంతోషంగా ఉండాలని ఆకాంక్షించారు, జిల్లా అధ్యక్షుడు శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ వినాయక మండపంలో ఏర్పాటు చేసిన అలంకరణ చాలా అద్భుతంగా ఉందన్నారు, కమిటీ సభ్యులను పేరుపేరునా పలకరించారు, ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు జీవి. వంశీ, దేవి ప్రసాద్ రెడ్డి, దినేష్ రెడ్డి, నిఖిల్, మహేష్, నవీన్, సుబ్బారెడ్డి, దినేష్ రెడ్డి, నవీన్, హవీష్, తరుణ్, జయకృష్ణ, తరుణ్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రారంభమైన మెగా డీఎస్సీ సర్టిఫికెట్ల పరిశీలన



నిమగ్నమయ్యారు.గురువారం కడప నగరం ఎస్వీ ఇంజనీరింగ్ కళాశాలలో మెగా డీఎస్సీ 2025 సర్టిఫికెట్ పరిశీలన కార్యక్రమం ప్రశాంతంగా ప్రారంభమైంది. హారిజంటల్ వర్టికల్ రిజర్వేషన్ల ఆధారంగా అభ్యర్థి లాగిన్ లోనే ఆర్డర్ కాపీలు జనరేట్ అయ్యాయి. ఆధార్ కాపీలు జనరేట్ అయినవారు మాత్రమే సర్టిఫికెట్ వెరిఫికేషన్కు హాజరై తమ సర్టిఫికెట్లను వెరిఫికేషన్ చేయించుకున్నారు. అయితే చివర ర్యాంకులో ఉన్నవారికి సర్టిఫికెట్ వెరిఫికేషన్‌లో ఎవరైనా విఫలమైతే అవకాశం రావచ్చని ఉపాధ్యాయ వర్గాల సమాచారం. వెరిఫికేషన్ కార్యక్రమాన్ని ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి, మెగా డీఎస్సీ రాష్ట్ర అబ్జర్వర్ మధుసూదన రావులు పరిశీలించారు.

**జిల్లాలో ముందే వచ్చిన దసరా పండగ : ఎమ్మెల్సీ రాంగోపాల్ రెడ్డి:**

జిల్లాలో దసరా పండుగ ముందే వచ్చిందని ఎమ్మెల్సీ రాంగోపాల్ రెడ్డి పేర్కొన్నారు సర్టిఫికెట్ వెరిఫికేషన్ కార్యక్రమాన్ని పరిశీలించిన ఆయన విలేకరులతో మాట్లాడుతూ జిల్లాలో పండగ వాతావరణం నెలకొంది అన్నారు ముఖ్యమంత్రి చంద్రబాబు ఇచ్చిన మాట ప్రకారం డీఎస్సీ అభ్యర్థుల ఉద్యోగాల భర్తీకి శ్రీకారం చుట్టారన్నారు. అభ్యర్థులు ఎటువంటి ఆందోళనకు గురికావలసిన అవసరం లేదని నోటిఫికేషన్ ఇచ్చిన ప్రకారంగా ఉద్యోగాలు భర్తీ చేస్తారన్నారు ఉద్యోగాలు ఇవ్వకుండా మోసం చేశారని తెలిపారు. కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేస్తున్నట్లు తెలిపారు.



## అక్రమంగా తరలిస్తున్న మద్యం సీసాలు స్వాధీనం

### కేసు నమోదు చేసిన ఎస్ఐ కొండారెడ్డి

**పోరుమామిళ్ల మేజర్‌న్యూస్ :** పోరుమామిళ్ల మండలం, వెంకటాపురం గ్రామం వద్ద అదే గ్రామానికి చెందిన పులిమద్ది బాల సిద్ధయ్య 15 మద్యం బాటిల్‌లను అనుమతి లేకుండా అక్రమంగా తీసుకువెళుతున్న అతనిని అరెస్టు చేసి, మద్యం సీసాలను స్వాధీనం చేసుకొని, అతనిపై కేసు నమోదు చేసినట్లు పోరుమామిళ్ల ఎస్సై కొండారెడ్డి తెలిపారు.

## పులివెందుల మున్సిపాలిటీలో వైసీపీకి టీడీపీ ఝలక్

**పులివెందుల మేజర్‌న్యూస్ :** పులివెందుల మండలంలోనీ జడ్పిటిసి ఉప ఎన్నికల్లో విజయం సాధించిన ఉత్సాహంలో తెదేపా పులివెందుల మున్సిపాలిటీ నందు కూడా పాగా వేసి దిశగా వైసీపీకి ఝలక్ ఇస్తోంది. శ్రీరామ హాల్ రోడ్ లోని డాక్టర్ కొంగనపల్లి సాయి కిషోర్ కొంగనపల్లి శ్రీనివాసులు కుటుంబం తో సహా 20 కుటుంబాలు మరియు వెంకటేశ్వర రెడ్డి తో సహా 40 కుటుంబాలు నియోజక వర్గ ఇన్చార్జి మారెడ్డి రవీంద్రనాథ రెడ్డి ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. వీరికి బీటెక్ రవి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా బీటెక్ రవి మాట్లాడుతూ వైయస్ రాజారెడ్డి సతీమణి జయమ్మ సర్పంచ్ అయినప్పటి నుంచి నమ్మిన బంటులా ఉంటూ వైయస్ కుటుంబానికి కట్టప్పలా సేవ చేసిన బలిజ సామాజిక వర్గానికి చెందిన బలమైన కొంగనపల్లి శ్రీనివాసులు కుటుంబాన్నీ వైసీపీ పట్టించు కోకపోవడంతో టిడిపిలోకి డాక్టర్ కొంగనపల్లి వెంకట సాయి కిషోర్ తో సహా 20 కుటుంబా లు చేరారని అలాగే వెంకటేశ్వర్ రెడ్డి కూడా అసంతృప్తితోనే టిడిపిలో చేరారన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చినప్పటి నుంచి ప్రజలు ప్రశాంతంగా ఉన్నారని, పట్టణంలో నీటి సమస్య లేకుండా చేశామన్నారు. గత ప్రభుత్వంలో లబ్ధి పొందిన వైసీపీ నాయకులు అజ్ఞాతవానికి వెళ్లడం జరిగిందన్నారు. అమాయకులను రెచ్చగొట్టి టిడిపి వారిపై దాడులు చేయిస్తున్నారన్నారు. ఇప్పటికైనా చిల్లర రాజకీయాలు మానుకోవాలని వైసీపీకి హితవు పలికారు. పులివెందుల మున్సిపాలిటీ కైవసం చేసుకోవడానికి ప్రయత్నిస్తున్నామని



అందులో భాగంగానే చేరికలు ఉన్నాయన్నారు. ఇది ట్రైల్ మాత్రమే అని మరిన్ని చేరికలు ముందు ముందు భారీగా ఉన్నాయన్నారు. ఈ కార్యక్రమంలో హజ్ కమిటీ డైరెక్టర్ మహబూబాషా , టిడిపి నాయకులు పార్థసార రెడ్డి, తూట్ల మధుసూదన్ రెడ్డి, వెంకటరామిరెడ్డి, శ్రీనాథ్ రెడ్డి, పుష్ప నాథరెడ్డి, ఓబుల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఎరువుల దుకాణాలపై విజిలెన్స్ దాడులు

**కమలాపురం, మేజర్‌న్యూస్ :**మండల పరిధిలోని ఎరువుల దుకాణాల పై విజిలెన్స్ అధికారులు దాడులు నిర్వహించారు. రైతులకు ఎరువులను అధిక ధరలకు విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవని, వారి లైసెన్సులు రద్దు చేస్తామని జిల్లా వ్యవసాయ అధికారి చంద్ర నాయక్ తెలిపారు జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు వ్యవసాయ విజిలెన్స్ శాఖల సంయుక్త ఆధ్వర్యంలో తనిఖీలు చేశారు. సబ్సిడీ ద్వారా రైతులకు అందే ఎరువులు అలాగే యూరియా, డి ఏ పి, ఎం ఓ సి,కాంప్లెక్స్ ఎరువులు లకు సంబంధింత క్రయా విక్రయాల వివరాలను పరిశీలించారు. అంతేకాకుండా యూరియా, స్టాక్ వివరాలు, రిజిస్టర్, రసీదులపై ఆరా తీశారు. దీంతోపాటు పారం ఓ, గౌడన్ లలో సంబంధిత పరిశీలన చేశారు. అధిక ధరలకు విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవని, అన్ని రికార్డులు సక్రమముగా అమలు చేయాలని దుకాణదారులకు ఆదేశించారు. లేని పక్షంలో కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. కార్యక్రమంలో వ్యవసాయ సహాయ అధికారి ఏవి నరసింహారెడ్డి, విజిలెన్స్ ఏసి సుధాకర్ సీఐ రోషన్,మండల వ్యవసాయ అధికారి సరస్వతి తదితరులు పాల్గొన్నారు.

## నిరుద్యోగ యువత పారిశ్రామికంగా ముందడుగు వేయాలి

**కడప టౌన్, మేజర్‌న్యూస్:** ప్రభుత్వ ఆధ్వర్యంలో యువతకు అందించే రుణాలను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా పరిశ్రమల కేంద్రం అసిస్టెంట్ డైరెక్టర్ శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు. గురువారం నగరంలోని బాలాజీ నగర్ మై భారత్ ,నెహ్రూ యువ కేంద్ర కార్యాలయం నందు ఫ్లాగ్ షిప్ పథకాల పైన వర్క్ షాప్ కార్యక్రమం నిర్వహించారు. ప్రభుత్వ సహకారంతో చిన్న స్థాయి పరిశ్రమల నుండి భారీ స్థాయి పరిశ్రమలు ఏర్పాటు చేసే విధంగా నిరుద్యోగ యువత అడుగులు వేయాలని పిలుపునిచ్చారు. పీఎంఈజీపి ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వం ద్వారా గ్రామీణ ప్రాంత నిరుద్యోగులకు 35% వరకు సబ్సిడీ లోన్లు మంజూరు అవుతాయని వెల్లడించారు. సబ్సిడీ లోన్లను సద్వినియోగం చేసుకొని పారిశ్రామికంగా ముందడుగు వేసి నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలి అని పిలుపునిచ్చారు. మై భారత్ జిల్లా యువజన అధికారి ప్రదీప్ కుమార్ మాట్లాడుతూ ప్రభుత్వ సహకారముతో అందించే ప్రతి పథకాన్ని సద్వినియోగం చేసుకునేందుకు యువత ముందుకు రావాలి అని అన్నారు. జిల్లా ఇండస్ట్రియల్ సెంటర్ ఆధ్వర్యంలో లభించే అవకాశాల పైన క్షుణ్ణంగా వివరించారు. కార్యక్రమంలో మై భారత్ అకౌంట్ ,ప్రోగ్రామ్ సూపర్వైజర్ ఎంసి బాబు రెడ్డి, శైలజ,శూలం లక్ష్మీదేవి, చిగిచెర్ల రవీంద్ర రెడ్డి,కె.నాగేశ్వర్ రెడ్డి, మై భారత్ వాలంటీర్లు పాల్గొన్నారు.

# ఎరువుల దుకాణాలపై విజిలెన్స్ దాడులు

### అధిక ధరలకు విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవు



**వేంపల్లె, మేజర్‌న్యూస్:** పట్టణంలోనీ ఎరువుల దుకాణాలపై విజిలెన్స్ అధికారులు దాడులు నిర్వహించారు. గురువారం జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు వ్యవసాయ, విజిలెన్స్ శాఖల సంయుక్త ఆధ్వర్యంలో తనిఖీలు చేశారు. సబ్సిడీ ద్వారా రైతులకు అందే ఎరువులు అలాగే యూరియా,డిఏపి, ఎంఓసి, కాంప్లెక్స్ ఎరువులకు సంబంధిత క్రయా విక్రయాల వివరాలను పరిశీలించారు. అంతేకాకుండా యూరియా స్టాక్ వివరాలు, రిజిస్టర్, రసీదులపై ఆరాతీసారు. దీంతో పాటు ఫారం ఓ, గౌడన్ లలో సంబంధిత పరిశీలన చేశారు. అధిక ధరలకు విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవని, అన్ని రికార్డులు సక్రమంగా అమలు చేయాలని దుకాణదారులకీ ఆదేశించారు. లేని పక్షంలో కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. శ్రీకాంత్ ఫెర్టిలైజర్స్ దుకాణంలో సుమారు రూ. 2.34 లక్షల విలువ చేసే వివిధ రకాల ఎరువుల రికార్డు అప్డేట్ లేనందున వీటి అమ్మకాలను తాత్కాలిక నిలుపుదల చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ సహాయ సంచాలకులు ప్రభాకర్ రెడ్డి, మండల అధికారి శివశంకర్ రెడ్డి, విజిలెన్స్ అధికారి రామకృష్ణ, వేంపల్లె సీఐ నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర ప్రజలపై విద్యుత్ బారాం తగ్గించకపోతే మరో బషీర్ బాగ్ ఉద్యమం తప్పదు..!

### వామపక్షాల ఆధ్వర్యంలో విద్యుత్తు మృత వీరులకు నివాళి



**బద్వేల్, మేజర్‌న్యూస్ :** కూటమి ప్రభుత్వంరాష్ట్ర ప్రజలపై విద్యుత్ బారాలు తగ్గించక పోతే విద్యుత్ సమస్యలపై మరో బషీర్ బాగ్ ఉద్యమం తప్పదని హెచ్చరించిన వామపక్షాల డిమాండ్‌చేశారు. వామపక్షాల ఆధ్వర్యంలో విద్యుత్తు మృత వీరులకు నివాళి అర్పించారు. వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో గురువారం పట్టణంలోని అంబేద్కర్ సర్కిల్ వద్ద 2000 సంవత్సరం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో విద్యుత్ చార్జీల వ్యతిరేక పోరాటంలో బషీర్ బాగ్ వద్ద పోలీసులు జరిపిన కాల్పుల్లో అసువులు బాసిన అమరవీరుల 25వ వర్ధంతి సందర్భంగా నివాళులర్పిస్తూ ప్రతిజ్ఞ చేయడం జరిగింది. ఈ సందర్భంగా సీపీఐ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు వి. వీరశేఖర్, సిపిఐ(యం) పట్టణ కమిటీ సభ్యులు యం.చిన్ని, సిపిఐ (ఎం.ఎల్) లిబరేషన్ పార్టీ జిల్లా నాయకులు ఎస్. చంద్రశేఖర్‌లు సంయుక్తంగా మాట్లాడుతూ 2000 సంవత్సరం ఆగస్టు 28న విద్యుత్ ఉద్యమంలో భాగంగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో చలో అసెంబ్లీ కార్యక్రమం సందర్భంగా అప్పటి టిడిపి ప్రభుత్వం ఉద్యమకారులపై పోలీసు కాల్పులకు ఆదేశాలిచ్చింది. ఆ కాల్పుల్లో ఉద్యమ కార్యకర్తలు రామకృష్ణ, విష్ణువర్ధన్ రెడ్డి, బాలస్వామి చనిపోయారు. ఆ రోజున చంద్రబాబు ప్రభుత్వం దుర్మార్గంగా ఉద్యమకారులపై గుర్రాలతో తొక్కించి దాడి చేసి, ఉద్యమ నాయకులను భౌతికంగా హింసించడానికి సిద్ధపడింది. ఉద్యమం కారణంగా చంద్రబాబు ప్రభుత్వం, ఆ తర్వాత వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వాలు విద్యుత్ చార్జీలను పెంచే సాహసం చేయలేదని విద్యుత్తు రంగంలో ప్రపంచ బ్యాంకు సంస్కరణల అమలు పక్కకు పోయింది. 2000 సం॥ ఆగస్టు 28 విద్యుత్ సంస్కరణలకు వ్యతిరేకంగా హైదరాబాదులో జరిగిన పోరాటంలో మరణించిన మృతవీరులకు బద్వేలు వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో ప్రజల కోసం తృణప్రాయంగా ప్రాణాలర్పించిన మీకు మా విప్లవ జోహార్లు మీ త్యాగాలను వృధా కానివ్వబోమని మీరు చూపిన సమరశీల పోరాట బాటలో రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం కొనసాగిస్తున్న మోడీ– ఆదాని అనుకూల విద్యుత్ సంస్కరణలు, పెంచిన విద్యుత్ చార్జీలు, ట్రూ ఆఫ్ చార్జీలు, స్మార్ట్ మీటర్లు తదితర ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాడుతామని ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పట్టణ కార్యదర్శి పి. బాలు, పట్టణ నాయకులు నాగరాజు, పి.వి. రమణ,పి. వెంకటరమణ, ఎన్.నాగేశం, ప్రభాకర్, విజయమ్మ సిపిఐ (ఎం) పట్టణ కమిటీ సభ్యులు షేక్ మస్తాన్ షరీఫ్, షేక్ కైరున్ బీ, సగిలి రాయప్ప, పసుపుల మోక్షమ్మ, చెప్పాలి సుబ్బరాయుడు, బాబు, నాయకులు ఆదిల్,ఫాతిమా, బాలస్వామి సిపిఐ (ఎంఎల్) లిబరేషన్ పట్టణ నాయకులు అనిల్, బాబు, రామరాజు, నారాయణ, జయపాల్, చంద్రపాల్ తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా వినాయక చవితి మహోత్సవం

### సాంస్కృతిక కార్యక్రమాలతో భక్తులు



**దువ్వూరు, మేజర్‌న్యూస్ :** వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకుని దువ్వూరు మండలంలోని అన్ని గ్రామాలలో వాడ వాడలలో వినాయక చవితి వేడుకలను కమిటీ ఆధ్వర్యంలో భారీగా ఏర్పాటు చేసి వినాయక చవితి మహోత్సవ కార్యక్రమాలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వేద పండితులు పూజలు చేసి భక్తులు తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమం మండలంలోని 23 గ్రామ పంచాయతీలలో 130 విగ్రహాలు వినాయక చవితి పండుగను ఘనంగా నిర్వహించారు. నేడు పలు గ్రామాలలో గణేష్ నిమజ్జనం జరుగుతాయని కమిటీ సభ్యులు తెలిపారు. పలు గ్రామాల్లో మధ్యాహ్నం, రాత్రి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. రెండు రోజులు కోలాటం, చెక్క భజనలు, వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. మండలంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఎస్ ఐ వినోద్ కుమార్ ఆధ్వర్యంలో గట్టి బందోబస్తు నిర్వహించారు.

# శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే చట్టపరమైన చర్యలు

### – వన్ టౌన్ సీఐ తిమ్మారెడ్డి



**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్:** వన్ టౌన్ పోలీసు స్టేషను పరిధిలో శాంతిభద్రతలకు విఘాతం కలిగితే సహించేది లేదని వన్ టౌన్ సీఐ తిమ్మారెడ్డి తెలిపారు. గురువారం ఆయన వన్ టౌన్ సిఐగా బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వన్ టౌన్ పోలీసు స్టేషను పరిధిలో శాంతి భద్రతల పరిరక్షణకు కృషి చేస్తామని, శాంతి భద్రతలకు విఘాతం కలిగితే ఎంతటి వారైన ఉపేక్షించేది లేదన్నారు. అదేవిధంగా అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడిన కఠిన చర్యలు తప్పవన్నారు. అసాంఘిక కార్యకలాపాలకు ఎవరైనా పాల్పడితే ప్రజలు సమాచారం అందించి సహకరించాలని తెలిపారు.

# బండి నరవ కైలాసగిరి కొండను పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దాలి

### ఫారెస్ట్ అధికారి రఘునాథరెడ్డి



**పోరుమామిళ్ల, మేజర్‌న్యూస్:** పోరుమామిళ్ల నుండి టేకురుపేట వెళ్లే హైవే రోడ్డు దారి పక్కన ఉన్న బండి నరవ శ్రీ నందీశ్వర స్వామి దేవాలయ ప్రదేశంలో గల కైలాసగిరి కొండపై వేయి మొక్కలను నాటి పచ్చదనంతో నింపాలని పోరుమామిళ్ల గ్రీన్ ఆర్మీ అధ్యక్షులు కల్లూరు భాస్కర్ రెడ్డి పిలుపు మేరకు ఫారెస్ట్ అధికారులు రఘునాథరెడ్డి, కరుణాకర్, వెంకటరమణ, వారి సిబ్బంది తెలిపారు. వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా గురువారం దాదాపు 40 మంది గ్రీన్ ఆర్మీ కార్యకర్తలతో బండి నరవ శ్రీనందీశ్వరస్వామి దేవాలయ ప్రాంతంలో నేరేడు, రావి, వేప, ఉసిరి, మర్రి, ఏపీ ,మారేడు, చింత మొక్కలను నాటడం జరిగింది. ఈ కార్యక్రమంలో బండి నర్వ కమిటీ సభ్యులు ఫణి రావు స్వామి, వెంకటరెడ్డి, రామ సుబ్బారెడ్డి, బీరం రామ కృష్ణారెడ్డి,వెంకట్రాంరెడ్డి చిన్నయ్య, గురు ప్రసాద్ రెడ్డి, గ్రీన్ ఆర్మీ సభ్యులు పాల్గొన్నారు.

# ప్రవేట్ ఎయిడెడ్ పాఠశాలల్లో మధ్యాహ్న భోజనం పథకం తనిఖీలు..!

### మెనూ ప్రకారం విద్యార్థులకు పౌష్టిక ఆహారంఅందించాలి
### కాశినాయన మండలం విద్యాశాఖ అధికారి మహమ్మద్ షఫీ



**బద్వేల్ (కాశినాయన) మేజర్‌న్యూస్:** కాశినాయన మండల పరిధిలోని ప్రవేట్ ఎయిడెడ్ పాఠశాలల్లో మధ్యాహ్న భోజనం పథకంలో భాగంగా తనిఖీలు చేసిన కాశినాయన మండలం విద్యాశాఖ అధికారి మహమ్మద్ షఫీ జిల్లా పరిషత్ హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు నాగేశ్వరావు, చెన్నకృష్ణారెడ్డి గురువారం ఆకస్మికంగా ప్రవేట్ ఎయిడెడ్ పాఠశాలలు తనిఖీ చేసి పాఠశాలలో విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులకు మధ్యాహ్న భోజనం పథకం ద్వారా స్వచ్ఛమైన రుచికరమైన పౌష్టిక ఆహారాలు అందిస్తున్నారా.! అదేవిధంగా విద్యార్థులకు సక్రమంగా మెనూ ప్రకారం సరిగా పెడుతున్నారా..! లేదా అని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. పాఠశాల అధ్యాపకులు వంట ఏజెన్సీల ద్వారా నిర్వహించే నిర్వాహకులు మెనూ ప్రకారం పాటించి విద్యార్థులకు పరిశుభ్రతల నడుమ భోజన తయారు చేయించి డొక్కా సీతమ్మ మధ్యాహ్న పథకంలో భాగంగా విద్యార్థులకు ఆహార పదార్థాలు పంపిణీ చేయాలన్నారు. మండలంలో ప్రతి ఒక్క పాఠశాలలో డొక్కా సీతమ్మ మధ్యాహ్నం పథకం భోజనం మెనూ ప్రకారం పాటించాలని లేదంటే వెంటనే నిర్వాహకులపై చర్యలు తీసుకుంటామని తెలిపారు. గంగణపల్లె, కొండ్రాజూపల్లె పాఠశాలల్లో అన్ని రకాల రికార్డులు విద్యార్థుల హాజరు ఈ తనిఖీల్లో భాగంగా పాఠశాలలకు సంబంధించిన పలు రికార్డులను తనిఖీ చేశారు ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు జోజెయ్య, భాస్కర్‌రెడ్డి ఆఫీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# రెవెన్యూపరమైన సమస్యలు పరిష్కరిస్తా

### తాహశీల్దార్‌గా మనోహర్ రెడ్డికి పూర్తి బాధ్యతలు



**రాజుపాళెం,మేజర్‌న్యూస్:** ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉండి రెవెన్యూ పరమైన సమస్యల పరిష్కారానికి ప్రత్యేక కృషి చేస్తానని తాహశీల్దార్ జె. మనోహర్ రెడ్డి అన్నారు గురువారం తాహశీల్దారుగా బాధ్యతలు చేపట్టారు డిప్యూటీ తాహశీల్దార్‌గా ఉన్న మనోహర్ రెడ్డికిజిల్లా కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి ఉత్తర్వుల మేరకు తాహశీల్దార్ గా పూర్తి బాధ్యతలు అప్పగించారు ఇప్పటికే మనోహర్ రెడ్డి ప్రజలు రైతుల భూ సమస్యలు పరిష్కరించడంలో ప్రత్యేక కృషి చేస్తున్నారు ఇక్కడ పనిచేస్తున్న తాహశీల్దార్ వెంకటేశ్వర్లు జులై నెల చివర్లో పదవి విరమణ చేశారు ఆయన స్థానంలో ప్రొద్దుటూరు తాహశీల్దార్ గంగయ్య ఇంచార్జి బాధ్యతలు నిర్వర్తిస్తూ వచ్చారు తాహశీల్దార్ గా బాధ్యతలు చేపట్టిన మనోహర్ రెడ్డిని మండల రెవెన్యూఇన్ స్పెక్టర్ హుస్సేన్ రెడ్డి సీనియర్ అసిస్టెంట్ మస్తాన్ వల్లి మండల సర్వే అధికారి విజయభాస్కర్ సిబ్బందితోపాటు గ్రామ రెవెన్యూ అధికారులు అభినందనలు తెలిపారు.

# జన విజ్ఞాన వేదిక నూతన కార్యవర్గం ఎన్నిక

### అధ్యక్షుడు గుడిమె గురయ్య, ప్రధాన కార్యదర్శిగా ఖాసిం వలి



**పోరుమామిళ్ల మేజర్‌న్యూస్:** పోరుమామిళ్లలో జరిగిన జన విజ్ఞాన వేదిక మండల సమావేశం నందు నూతన కమిటీని ఎన్నుకున్నట్లు ఆ సంస్థ రాష్ట్ర కమిటీ సభ్యులు దేవదత్తం తెలిపారు. జెవివి మండల అధ్యక్షులుగా గుడిమె గురయ్య, ప్రధాన కార్యదర్శిగా ఎస్. ఖాసీం వల్లి, కోశాధికారి గా రవీంద్ర ఎన్నికయ్యారు. గౌరవ సలహాదారుగా రాష్ట్రపతి అవార్డు గ్రహీత ఎస్. దాదాపీర్, ఉపాధ్యక్షులుగా పఠాన్ఆఫ్రిది, కార్యదర్శులుగా డి.రవికుమార్, ఎ.ఇబ్రహీం, ఐ.వి జయభాస్కర్, బి.రవి ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మాట్లాడుతూ పోరుమామిళ్ల మండలంలో జన విజ్ఞాన వేదిక బలోపేతానికి తమ వంతు కృషి చేస్తామన్నారు. శాస్త్రీయ సమాజ నిర్మాణమే తమ లక్ష్యమన్నారు. విద్యార్థులలో శాస్త్రీయ ఆలోచనలు రేకెత్తించి వారిని విజ్ఞానం వైపు నడిపిస్తామన్నారు. నూతన కమిటీకి రాష్ట్ర కమిటీ సభ్యులు దేవదత్తం శుభాకాంక్షలు తెలిపారు.

## సకలవిఘ్నాలు తొలగించు గణపయ్య

గ్రామాల్లో అంబరాన్నింటిన సంబరాలు



**రాజుపాళెం, మేజర్‌న్యూస్:** గ్రామాల్లో వినాయక చవితి ఉత్సవాలు బుధవారం అంగరంగ వైభవంగా సాగాయి వాడవాడల గణనాథుడు కొలువై భక్తులకు దర్శనమిచ్చాడు ప్రత్యేక అలంకరణలో మండపాలు పార్వతి పరమేశ్వరులతో కూడిన వినాయకవిగ్రహాలను కొలువుదిర్చి భక్తితో పూజలు చేశారు గతంలో కంటే గ్రామాల్లో వినాయక విగ్రహాలు మండపాలు ప్రత్యేక ఆకర్షణీయంగా నిలిచాయి గణేష్ మండపాల వద్ద అల్పాహారాలు అన్నదానాలుభక్తులకు అం దించారు మండల వ్యాప్తంగా సుమారు 80 వినాయక విగ్రహాలను ఏర్పాటు చేశారు పిల్లలు యువకుల కేరింతలతో గణేష్ మండపాల వద్ద సందడి నెలకొంది. మూడు రోజులు ఐదు రోజులు ప్రత్యేక పూజలు అనంతరం వినా యకుని నిమజ్జనం చేస్తారు.అందుకు అనుగుణంగా వెల్లాల పుణ్యక్షేత్రం,టంగుటూరు, వెలవలి గ్రామాల సమీపంలోని కుందూ నదిపై నిర్మించిన వంతెనల వద్ద నుండి నిమజ్జనానికి సంబంధిత అధికారులుఅన్ని ఏర్పాట్లు చేశారు.

## విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ రాక



పెండ్లిమర్రి, మేజర్‌న్యూస్: మండలంలోని చెర్లోపల్లి పంచాయతీ పగడాల పల్లి విజయ దుర్గ కాలనీ ప్రాంతంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల సెప్టెంబర్ రెండవ తేదీన ప్రారంభోత్సవ సందర్భంగా విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ రాకను పురస్కరించుకొని ముందస్తు ప్రణాళికలో భాగంగా మెప్మా పి.డి. కిరణ్ కుమార్, పులివెందుల ఆర్డీవో చిన్నయ్య గురువారం సాయంకాలం ఆదర్శ ప్రభుత్వ డిగ్రీ కళాశాలను పర్యవేక్షించారు.. ఈ కార్యక్రమంలో మండల తహసీల్దార్ అనురాధ, మండల సర్వేయర్ శివప్రసాద్ రెడ్డి, పోలీసు అధికారులు చల్లని దొర, మధుసూదన్ రెడ్డి, మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు ఎస్.పి.జి.ఆర్, తదితరులు పాల్గొన్నారు.

## పులివెందుల సబ్ జైలు విజిట్ చేసిన న్యాయ విభాగము

న్యాయ సేవాధికార సంస్థ, కడప ఎస్.బాబా ఫక్రుద్దీన్




**పులివెందుల, మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ అమరావతి వారి ఆదేశానుసారంగా, డాక్టర్ సి.యామిని, అధ్యక్షులు మరియు జిల్లా ప్రధాన న్యాయమూర్తి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, కడప వారి సూచనల మేరకు సెక్రటరీ-కం-సీనియర్ సివిల్ జడ్జి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, కడప ఎస్.బాబా ఫక్రుద్దీన్ వారు పులివెందుల సబ్ జైలు లీగల్ ఎయిడ్ క్లినిక్ ను విజిట్ చేయడం జరిగినది. రిజిస్టర్లను పరిశీలించడం జరిగినది. ఈ సందర్భంగా మాట్లాడుతూ లీగల్ ఎయిడ్ క్లినిక్ ప్రాధాన్యతను తెలియజేశారు, జైలు లోపల ఖైదీల హక్కులు, ఉచిత న్యాయ సహాయము, లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ సిస్టము, ఖైదీలతో మాట్లాడి వారి కేసు వివరాలను, ఆరోగ్య విషయాలను అడిగి తెలుసుకున్నారు, ఉచిత న్యాయ సహాయమును సద్వినియోగం చేసుకోవాలి అన్నారు, అనంతరం జైలు పరిసరాలను, టాయిలెట్లను, వంట గదిని, రిజిస్టర్ లను పరిశీలించి తగు సూచనలను సలహాలను ఇవ్వడం జరిగినది. లీగల్ సర్వీసెస్ హెల్ప్ లైన్ నెంబర్ 15100 పై ప్రచారం నిర్వహించడం జరిగినది. ఏదైనా సమస్యలుంటే పులివెందుల మండల న్యాయ సేవా సమితిని మరియు జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కడపను సంప్రదించవచ్చు అన్నారు. ఈ కార్యక్రమములో పులివెందుల సబ్ జైలు సూపర్డెంట్, ప్యానల్ న్యాయవాది, పారా లీగల్ వాలంటరీ మరియు ఖైదీలు పాల్గొన్నారు.

## నాయకుని విగ్రహాల నిమజ్జన ప్రదేశాలను పరిశీలించిన అధికారులు

ప్రజలకు ఇబ్బందులు కలకుండా నిమజ్జన కార్యక్రమాలు
తహసీల్దార్ యేమిరెడ్డి సంజీవరెడ్డి - ఎంపీడీవో సి.రామకృష్ణ
- ఎస్ ఐ వినోద్ కుమార్



**దువ్వూరు, మేజర్‌న్యూస్ :** దువ్వూరు మండలంలోని వినాయక చతుర్థి పండగ సంబరాలలో భాగంగా నేటి నుంచి అనగా 29వ తేది వినాయకుని విగ్రహాలు నిమజ్జన కార్యక్రమాలు నిర్వహణను ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రజలకు ఇబ్బందులు కలగకుండా నిమజ్జన కార్యక్రమాలు జరగాలని తహసిల్దార్ సంజీవరెడ్డి, ఎంపీడీవో రామకృష్ణ, ఎస్ఐ వినోద్ కుమార్ లు పేర్కొన్నారు. గురువారం మండలం యందు గలవిగ్రహ మండపాల వద్ద విగ్రహ కమిటీ సభ్యులకు తెలియజేసారు. తెలుగు గంగ డ్యాంవద్ద, కుందునది వద్ద, దువ్వూరు అనకట్ట వద్ద, కేసీ కెనాల్ కట్ట వద్ద, తదితర ప్రాంతాలను మండల అధికారులు పరిశీలించారు. నిమజ్జన ప్రదేశాలలో విద్యుత్ సౌకర్యము, ఇతర సౌకర్యాలు పరిశీలించారు. నిమజ్జనం ఏ సమయంలో ట్రాక్టర్లలో చిన్నపిల్లలు, ముసలివాళ్ళు, వెళ్లకూడదని తెలిపారు.ఈ కార్యక్రమంలో రెవెన్యూ ఇన్స్పెక్టర్ జాన్సన్, వీఆర్వో వెంకటేష్, పంచాయతీ కార్యదర్శి నరసింహారావు, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పేద, మధ్య తరగతి విద్యార్థులకు ప్రయోజనకరం ఈషా యూపిపియస్సీ వెబ్‌సైట్



**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్:** ఈషా యూపిపియస్సీ వెబ్సైట్ పేద, మధ్య తరగతి విద్యార్థులకు ప్రయోజనకరమని ఉపాధ్యాయ సంఘాల సమన్వయ వేదిక రాష్ట్ర గౌరవాధ్యక్షులు ఒంటేరు శ్రీనివాసుల రెడ్డి తెలిపారు. కేంద్ర ప్రభుత్వం నిర్వహించే యూపిపియస్సీ ఉద్యోగాలకు సమాయత్తమయ్యే విద్యార్థులకు సివిల్ సర్వీసెస్ శిక్షణలో నిష్ణాతులైన రవిశంకర్ రెడ్డి రూపొందించిన స్థానిక శ్రీరాముల పేటలోని ఉపాధ్యాయ సేవా కేంద్రంలో డబ్ల్యూడబ్ల్యూడబ్ల్యూ.ఈషాయుపిఎస్.ఇన్ పేరుతో అద్భుతమైన వెబ్సైట్ ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఒంటేరు శ్రీనివాసుల రెడ్డి మాట్లాడుతూ వినాయక చవితి నాడు ప్రారంభించిన ఈ వెబ్సైట్ నిర్విఘ్నంగా కొనసాగుతుందని ఆకాంక్షించారు. రవిశంకర్ రెడ్డి తన 13సంవత్సరాల సుదీర్ఘ అనుభవం నిక్షిప్తంగా దాగి ఉన్నదని, ముఖ్యంగా పేద, మధ్య తరగతి విద్యార్థులకు ఇది ఒక కరదీపంలా ఉపయోగపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో విశ్రాంత అధ్యాపకులు శివప్రసాద్ రెడ్డి, ప్రముఖ వైద్యులు డాక్టర్ వరుణ్ కుమార్ రెడ్డి, రాయలసీమ వ్యాయామ శిక్షణ కళాశాల అధ్యాపకులు డాక్టర్ కూరపాటి శ్రీనివాసుల రెడ్డి, ఎస్ఎల్టీఏ రాష్ట్ర కోశాధికారి బోగా గంగాధర్, ప్రైవేటు ఉపాధ్యాయులు సంఘం జిల్లా అధ్యక్షుడు గద్దం రాజు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్టీసీ బస్సు పల్సర్ బైక్ ఢీ: వ్యక్తికి గాయాలు



**కలసపాడు మేజర్‌న్యూస్:** మండలంలోని గంగాయపల్లె గ్రామం వద్ద బుధవారం మధ్యాహ్నం పుల్లపు ప్రశాంత్ అనే వ్యక్తి కలసపాడు నుంచి తన సొంత గ్రామమైన కిష్టం శెట్టి పల్లెకు వెళుతుండగా గంగాయపల్లె మలుపు వద్ద గిద్దలూరు నుంచి పోరుమామిళ్లకి వెళుతున్న ఆర్టీసీ బస్సును ఢీకొని కాలుకు నుజ్జు నుజ్జు అయింది స్థలాన్ని కలసపాడు పోలీసులు చేరుకొని ప్రశాంతును 108తో గిద్దలూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు ఆర్టీసీ డ్రైవర ను బొమ్మి కాశయ్య పైకలసపాడు ఎస్ఐ తిమోతి కేసు నమోదు చేశారు.

## ఘనంగా ప్రారంభమైన శ్రీరంగని నూలు పూజా ఉత్సవాలు



**పులివెందుల, మేజర్‌న్యూస్ :** పులివెందులలో వెలిసిన పురాతన శ్రీ రంగనాథ స్వామి ఆలయంలో నూలు పూజ ఉత్సవాలు ఉదయం ఘనంగా ప్రారంభమయ్యాయి. ఉదయం స్వామివారికి అభిషేకం, పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అలాగే ధ్వజస్తంభానికి ప్రత్యేక పూజలు నిర్వహించి ఈ కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు. ఈ కార్యక్రమాల్లో ఆలయ చైర్మన్ సుధీకర్ రెడ్డి, ఈవో కొట్టె వెంకటరమణలు, ధర్మకర్తలు బత్తల నాగ శేఖర్ ,కాంబోజీ మల్లికార్జున, ఉమామహేశ్వరి, మేడం దినేష్ కుమార్ గుప్త, అల్లం రంగనాయకులు రాయల్ తదితరులు పాల్గొన్నారు. శ్రీ రంగనాథ స్వామి వారి నూలు పూజ పవిత్రోత్సవాల్లో భాగంగా గురువారం ఉదయం రాయలసీమ పశ్చిమ పట్టభద్రుల ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి స్వామివారికి పూజలు నిర్వహించారు. అంతకుముందు ఎమ్మెల్సీ రాంగోపాల్ రెడ్డిని ఈవో వెంకటరమణ , ప్రధాన అర్చకులు కృష్ణరాజ శర్మల ఆధ్వర్యంలో స్వాగతం పలికారు. పూజల అనంతరం స్వామివారి తీర్థ ప్రసాదాలను అర్చకులు కృష్ణరాజేష్ శర్మ అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ లో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలను ఇతర సేవా కార్యక్రమాలను ఎమ్మెల్సీ రాంగోపాల్ రెడ్డి ఈవోని అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు మహేష్ శివారెడ్డి, నాయుడు తదితరులు పాల్గొన్నారు.

**హనుమద్ వాహనంపై దర్శనమిచ్చిన శ్రీరంగడు**

పులివెందుల పట్టణంలో వెలిసిన శ్రీ రంగనాథ స్వామి ఆలయంలో గురువారం నూలు పూజ ఉత్సవాల్లో భాగంగా హనుమద్ వాహనంపై శ్రీ రంగనాథుడు శ్రీదేవి భూదేవి సమేత కొలువుతీరి భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా ఆలయ ఈవో కొట్టె వెంకటరమణ, చైర్మన్ సుధీకర్ రెడ్డి, ఆలయ సిబ్బంది, ధర్మకర్తలు, ఉభయ దారులు పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఆలయ ప్రధాన అర్చకులు కృష్ణరాజ శర్మ నేతృత్వంలో పూజా కార్యక్రమాలు నిర్వహించారు.

## పల్లె పల్లెన గణనాథునునికి విశిష్ట పూజలు



**ఖాజీపేట, మేజర్‌న్యూస్ :** వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకుని భక్తులు పల్లె పల్లెనా వినాయకుని ప్రతిమలను నెలకొలిపి పూజలు నిర్వహించారు. మండలంలోని ప్రతి పల్లెలో భక్తాదులు రెండు, మూడు ప్రతిమలను ఏర్పరచి పూజలు నిర్వహించారు. ఉదయం నుండి పూజాధికాలు నిర్వహించి మధ్యాహ్నం అన్నదానాన్ని చేసి సాయంత్రం నుండి భజనలు , కోలాటాలు తదితర సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటుచేశారు. మండలంలోని సుంకేసుల గ్రామంలో వెలసిన వినాయకుడి మూలవిరాట్ కి కుమ్మితి వెంకట సుబ్బారెడ్డి , కుమారి దంపతులు పులకాపన , అభిషేకాలు నిర్వహించి రాత్రి భక్తులతో , గ్రామస్థులతో కలసి భజనలు నిర్వహించారు. మండలం మొత్తం మీద వినాయకచవితి పర్వదినాన్ని ఎంతో వైభవంగా జరుపుకున్నారు. ఏర్పరచిన ప్రతిమల నిమజ్జన ఉత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు, పండుగ తొలి రోజు నుండి స్వామివారి దగ్గర ఉంచి పూజలు అందుకున్న లడ్డులను వేలం వేసేందుకు నిర్వాహకులు ఏర్పాట్లు చేస్తున్నారు. నిమజ్జన ఉత్సవాలను ఎంతో జాగ్రత్తగా నిర్వహించాలని పోలీసు శాఖ వారు నిర్వాహకులకు సూచించారు.

# ఆప్ నేతల ఇళ్లపై దాడులు దుర్మార్గం

### - జిల్లా కోఆర్డినేటర్ రహంతుల్లా



**వేంపల్లె మేజర్‌న్యూస్ :** ఆమ్ఆద్మీపార్టీ నేతల ఇళ్లపై కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ఈడీ, సిబిఐ ల దాడులు దుర్మార్గమని ఆప్ జిల్లా కోఆర్డినేటర్ రహంతుల్లా ధ్వజమెత్తారు. గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఆప్ మాజీ విద్యాశాఖ మంత్రి సౌరభ్ భరద్వాజ్ ఇంటిపై అక్రమంగా ఈడీ, సిబిఐ లతో బిజెపి దాడులు చేపించడం సరైంది కాదన్నారు. ఇది బిజెపి నియంత పాలనకు నిదర్శనమన్నారు. గత పదేళ్లుగా తమ పార్టీ పట్ల, అధినేత అరవింద్ కేజ్రీవాల్ పట్ల విషం కక్కుతూ వస్తుందన్నారు. ప్రజలకు ఉచిత విద్య, విద్యుత్, తాగు, సాగునీరు, అవినీతి రహిత పాలనను ఆప్ అమలు చేసిందని, వీటిని ఓర్వలేక బిజెపి ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయలేక, పరిపాలన చేతకాని పనికి మాలిన ఈవిధమైన చర్యలకు పాల్పడుతుందని మండిపడ్డారు. దేశంలో ఉన్న అవినీతి కుబేరులంతా బిజెపిలో ఉన్నారన్నారు. బిజెపి ప్రక్షాళనకు సమాధానమిచ్చే కాలం తొందరలోనే వస్తుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహాయ కన్వీనర్ దాదాపీర్, పీరుబాషా తదితరులు పాల్గొన్నారు.

# అనాధవృద్ధులకు అన్నదానం ఏర్పాటు

### అనాథల మధ్య ఎంపి జన్మదిన వేడుకలు



**వేంపల్లె మేజర్‌న్యూస్ :** స్థానిక రాజీవ్ నగర్ కాలనీలోని అమ్మ అనాథ వృద్ధాశ్రమం వృద్ధులకు అన్నదానం ఏర్పాటు చేశారు. బుధవారం ఎంపి వైఎస్ అవినాష్ రెడ్డి జన్మదినం సందర్భంగా అనాధవృద్ధుల మధ్య వేడుకలు నిర్వహించారు. అన్నదానంతో పాటు స్వీట్లు, పండ్లు పంపిణీ చేశారు. తమ అభిమాన నాయకుడి జన్మదిన వేడుకలను అనాథల మధ్య నిర్వహించడం సంతోషంగా ఉందని, మరిన్ని ఇలాంటి వేడుకలు చేపట్టాలని వైఎస్ఆర్సీపి మండల కార్యదర్శి పోలేపల్లి గణేష్, చిలకల ప్రసాద్ అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు రామాంజీరెడ్డి, కమతం రాజా, అంజీ, సుధాకర్, ఆంజనేయులు, సిద్దయ్య ఆశ్రమ నిర్వాహకుడు సుబ్బయ్య పాల్గొన్నారు.

# గణనాధునికి పూజలు నిర్వహించిన జడ్పిటిసి మారెడ్డి లతారెడ్డి

### విఘ్నాలు తొలగి ప్రతి ఒక్కరికి శుభాలు కలగాలి - మా రెడ్డి లతా రెడ్డి



**పులివెందుల మేజర్‌న్యూస్ :** వినాయక చవితి పండుగను పురస్కరించుకొని బుధవారం పులివెందుల టీడీపీ కార్యాలయంలో కూటమి నాయకులు, కార్యకర్తలతో కలిసి విఘ్నేశ్వరుడికి ప్రత్యేక పూజలు నిర్వహించిన పులివెందుల జడ్పీటీసీ మా రెడ్డి లతా రెడ్డి భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విఘ్నాలను తొలగించి సద్బుద్ధిని ప్రసాదించే వినాయకుడు, జ్ఞానం, విజయానికి సంకేతం. ఈ పవిత్ర పర్వదినం సందర్భంగా మా కుటుంబ సభ్యులతో కలిసి ప్రజలందరి ఆరోగ్యం, ఆనందం, శాంతి, సమృద్ధి కోసం, దేశ ప్రజల సుఖసంతోషాల కోసం, సమాజ శాంతి సమృద్ధుల కోసం, భారతదేశం అభివృద్ధి పథంలో మరింత ముందుకు సాగేందుకు ఆశీస్సులు అందించాలని వినాయకుడిని పులివెందుల జడ్పీటిసి మారెడ్డి లతా రెడ్డి వేడుకోవడం జరుగుతుందన్నారు ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు జోగి రెడ్డి, బ్రాహ్మణపల్లి వెంకటరామిరెడ్డి, పోరెడ్డి ప్రభాకర్ రెడ్డి, నల్లగారి భాస్కర్ రెడ్డి, మహబూబ్ బాషా, కాసిం వలీ, కొరియర్ ప్రసాద్, మహిళ కార్యకర్తలు, ఇతర టిడిపి నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# వల్లూరు పోలీస్ స్టేషన్లో వినాయక చవితి వేడుకలు

### విఘ్నాలు తొలగించే దేవుడు వినాయకుడు - ఎస్సై పెద్ద ఓబన్న - పంచామృతాభిషేకం ఆర్తి హారతి నిర్వహించిన - పూజారి



వల్లూరు మేజర్‌న్యూస్ : పోలీస్ స్టేషన్‌లో వినాయక చవితి సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు, ఈ సందర్భంగా గణపతి విగ్రహాన్ని స్టేషన్ ఆవరణలో ప్రతిష్టించి, శాస్త్రోక్తంగా పూజలు చేశారు. కార్యక్రమంలో ఎస్సై పెద్ద ఓబన్న గారు మరియు వారి సిబ్బంది పాల్గొన్నారు, ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ గణేశుడు విఘ్నాలను తొలగించే దేవుడు, పోలీసు శాఖ వంటి క్రమశిక్షణ మరియు సేవా రంగాల్లో గణపతి ఆశీస్సులు ఎంతో అవసరం అన్నారు,

**పూజా కార్యక్రమాన్ని స్థానిక పూజారి నిర్వహించి గణపతి గురించి చెబుతూ**

గణపతి అనేది విజ్ఞానానికి, విజయానికి, శుభారంభానికి ప్రతీక. ఆయన



శరీర నిర్మాణంలో హస్తి ముఖం ఉంటుంది. పెద్ద చెవి వినడానికి, చిన్న కన్ను చూసేందుకు, పెద్ద పొట్ట జ్ఞానానికి సూచిక. ఆయన వాహనం ముషికము (ఎలుక), ఇది సానుకూలంగా చిన్నదైనది కూడా గొప్ప పనులు చేయగలదని సూచిస్తుంది. గణపతి తన తల్లి పార్వతీదేవి ద్వారా సృష్టించబడ్డాడని పురాణకథ చెబుతుందన్నారు, పూజ అనంతరం ప్రసాదం పంపిణీ చేశారు..

# సుభాకర్ రెడ్డి కాలనీ శివపుత్ర గణపతిని దర్శించుకున్న వైయస్ మనోహర్ రెడ్డి



**పులివెందుల మేజర్‌న్యూస్ :** పులివెందుల పట్టణంలోని బైపాస్ రోడ్డులోగల చవ్వా సుభాకర్ రెడ్డి కాలనీ వరసిద్ధి వినాయక స్వామి ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో నేడు వినాయక చవితి సందర్భంగా ఏర్పాటు చేసిన శివపుత్ర గణపతి విగ్రహాన్ని పులివెందుల మున్సిపల్ ఇంచార్జి వైయస్ మనోహర్ రెడ్డి దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగింది. పురోహితులు సునీల్ స్వామి వేదమంత్రోచ్ఛారణల మధ్య శివపుత్ర గణపతి విగ్రహానికి విశేష పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు అందించడం జరిగింది. పురోహితులు, ఉత్సవ కమిటీ సభ్యులు వైయస్ మనోహర్ రెడ్డి కి పూలమాలవేసి, దైవఉత్తరీయం అందించడం జరిగింది. ఆయనతోపాటు నాయకులు హాలు గంగాధర్ రెడ్డి, ప్రముఖ వైద్య నిపుణులు డాక్టర్ వెంకటేష్ నాయక్, మాజీ ఖనిజాభివృద్ధి సంస్థ డైరెక్టర్ ప్రతాప్ రెడ్డి తదితరులు ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. గత రెండు దశాబ్దాలుగా నిర్విరామంగా అత్యంత భక్తిశ్రద్ధలతో, ఐకమత్యంతో వినాయక చవితి ఉత్సవాలు వైభవోపేతంగా నిర్వహిస్తున్న ఉత్సవ కమిటీ సభ్యులను, సుభాకర్ రెడ్డి కాలనీవాసులను ఈ సందర్భంగా వైయస్ మనోహర్ రెడ్డి ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో వరసిద్ధి వినాయక ఉత్సవ కమిటీ సభ్యులు నాగిరెడ్డి, శివారెడ్డి, ఇరికిరెడ్డి రఘునాథరెడ్డి, శ్రీనివాసులు రెడ్డి, మనోహర్ రెడ్డి, నాడగౌడ ప్రహ్లాద రావు, ఎరికల రెడ్డి, అహల్య దంపతులు, తదితరులు పాల్గొన్నారు.

# పేపర్ గణనాధునికి విశేష పూజలు

### వెండి వినాయకునికి పంచామృత అభిషేకం



**పులివెందుల మేజర్‌న్యూస్ :** పులివెందుల పట్టణ పరిధిలోని వివేకానంద స్కూల్ సెకండ్ బ్రాంచ్ వీధిలో పేపర్ తయారీతో చేసిన ప్రత్యేకమైన వినాయకుని విగ్రహాన్ని కొలువు చేశారు. ఈ కార్యక్రమాల్లో భాగంగా ముందుగా వెండి వినాయ కునికి పంచామృత అభిషేకము పేపర్ గణనాధునికి విశేష పూజలు భక్తులు ఆలయ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహి ంచారు. ఈ సందర్భంగా పేపర్ గణనాథుని తయారీ కమిటీ సభ్యులు, విగ్రహ దాత పోచం రెడ్డి సందీప్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ మనం చెప్పుకోదగ్గ విశేషమేమనగా ఈ విగ్రహం పూర్తిగా పేపర్ తో తయారు చేసిన విగ్రహము. ప్రస్తుత కాలంలో ఏ విగ్రహం చూసిన ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్ వాడుతున్నారు. దీనిని దృష్టిలో పెట్టుకొని ఈ కమిటీ సభ్యులు అందరూ కలిసి పూర్తిగా పేపర్ వాడి విగ్రహం తయారు చేశారు. కాబట్టి దీని వల్ల ఏమిటంటే ప్రకృతికి ఎటువంటి హానికరం ఉండదు. నిమజ్జనం చేసిన మూడు గంటలు లో విగ్రహం నిమజ్జనం అయిపోతుంది, ఈ వినాయక చవితి పండుగను పురస్కరించుకుని పండుగ రోజు ప్రత్యేక పూజలు అలంకారాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. సాయంకాల సమయాన భక్తుల ఆధ్వర్యంలో భజన కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు అబ్దుల్ బాసిత్, సమీర్ చాంద్, రామ లింగేశ్వర రెడ్డి, కేశవ రెడ్డి, చంద్రమౌళి, వంశీధర్ రెడ్డి, షాహిద్, అఖిల్, హృతిక్, రిషి, తదితరులు పాల్గొన్నారు.

# డీజేలు అల్లర్లు వద్దు- రాత్రి 10 తర్వాత కార్యక్రమాలకు నిషేధము

### విద్యుత్ పరంగా జాగ్రత్తలు - గ్రామాల్లోని విధుల్లో తిరిగి కమిటీ మెంబర్లకు సూచన

### ఎస్పీ ఆదేశాలతో మండపాల దగ్గర - ఎస్ఐ పెద్ద ఓబన్న





**వల్లూరు మేజర్‌న్యూస్ :** వినాయక చవితి నేపథ్యంలో వల్లూరు మండలంలోని పలు గ్రామాల్లో ఎస్ఐ పెద్ద ఓబన్న పర్యటించారు, కడప జిల్లా ఎస్పీ ఈజీ శ్రీ అశోక్ కుమార్ ఆదేశాల మేరకు మండలంలోని వినాయక మండపాలను సందర్శించి వర్షాలు పడుతున్న సందర్భంగా విద్యుత్ పరంగా పలు జాగ్రత్తలు తీసుకోవాలని కమిటీ సభ్యులు, స్థానిక ప్రజలకు తెలిపారు, ఈ సందర్భంగా ఎస్ఐ పెద్ద ఓబన్న మాట్లాడుతూ మండపాల దగ్గర విద్యుత్ పరంగా అన్ని విధాల జాగ్రత్తలు పాటించాలన్నారు, ఎవరూ శాంతిభద్రతలకు విఘాతం కలిగించకూడదని డీజేలు అల్లర్లు చేయవద్దని రాత్రి 10 గంటల తర్వాత ఎలాంటి శబ్ద ప్రసార కార్యక్రమాలు నిర్వహించరాదని తెలిపారు, వినాయక నిమజ్జనాల వరకు పండుగ శాంతియుతంగా జరగాలని, అందరూ భక్తిశ్రద్ధలతో గణనాథుడిని పూజించాలని కోరారు, అలాగే ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా గ్రామస్థులు పోలీసులకు సహకరించాలన్నారు, చట్టానికి విరుద్ధమైన పనులు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు..

# సిఎంఆర్ఎఫ్.. పేదలకు వరం

**– సంక్షేమం, ఆరోగ్యం పట్ల పూర్తి భరోసా – రూ.20 లక్షల సిఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ – టిడిపి నేత రఘునాథ్ రెడ్డి**

**వేంపల్లె మేజర్‌న్యూస్ :** ముఖ్యమంత్రి సహాయ నిధి(సిఎంఆర్ఎఫ్)తో పేదల ప్రాణాలు కాపాడుతున్నామని, పేదలకు ఇదొక వరం లాంటిదని తెలుగుదేశం పార్టీ వేంపల్లె మండల పరిశీలకుడు రఘునాథ్ రెడ్డి అన్నారు. బుధవారం స్థానిక టిడిపి కార్యాలయంలో రూ.20 లక్షల సిఎంఆర్ఎఫ్ చెక్కులను లబ్ధిదారులకు ఆయన పంపిణీ చేశారు. అనంతరం మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక ప్రజల సంక్షేమానికి పెద్ద పీట వేసిందన్నారు. పేద, మధ్య తరగతి, బడుగు బలహీన వర్గాల సంక్షేమం, ఆరోగ్యం పట్ల శ్రద్ధ చూపుతోందన్నారు. అలాగే వీరి జీవితాలకు భరోసా కల్పిస్తోందన్నారు. ప్రాణప్రాయ స్థితిలో ఉన్న నిరుపేదలకు సిఎంఆర్ఎఫ్ ద్వారా చికిత్సకు ఆర్థిక సాయం అందిస్తోందన్నారు. ఈ సందర్భంగా చెక్కులు అందుకున్న లబ్ధిదారులు సిఎం చంద్రబాబు, ఇంఛార్జి బిటెక్ రవికి కృతజ్ఞతలు తెలియజేశారు. కన్వీనర్ రామమునిరెడ్డి, ఉపాధ్యక్షుడు వీరభద్ర, సీనియర్



నేతలు షబ్బీర్, బాలస్వామిరెడ్డి, జగన్నాథరెడ్డి, రామగంగిరెడ్డి, తెలంగాణవలి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా అన్నదాన కార్యక్రమం



**పులివెందుల మేజర్‌న్యూస్ :** పులివెందుల పట్టణంలోని స్థానిక జెండా మాన్ వీధిలోనీ మిస్సమ్మ బంగ్లా ఆవరణలో ఉన్న వినాయక చవితి పండుగ పురస్కరించుకొని వినాయక విగ్రహ మండపం దగ్గర గురువారం భక్తులకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం కూడా ఇలాగే అన్నదానం చేయడం కూడా జరుగుతోందని భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అన్నదాన కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ కార్యక్రమంలో కమిటీ ఉత్సవ సభ్యులు శ్రీకాంత్,ఖాదర్,వినోదు సాయి ,శివారెడ్డి,అన్వర్ తదితర భక్తులు పాల్గొన్నారు.

## భాగ్యనగర్ కాలనీలో భక్తిశ్రద్ధలతో వినాయక చవితి ఉత్సవాలు



**కడప క్రైమ్ మేజర్‌న్యూస్ :** కడప నగరంలోని భాగ్యనగర్ కాలనీలో వినాయక చవితి ఉత్సవాలను విద్యార్థి యువత గణేష్ మండపాన్ని ఏర్పాటు చేసి ఘనంగా భక్తిశ్రద్ధలతో ఉత్సవాలను జరిపారు, పెద్ద సంఖ్యలో భక్తులు పూజా కార్య క్రమాలలో పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించారు, భాగ్యనగర్ కాలనీ విద్యార్థులందరూ కమిటీగా ఏర్పడి గత మూడు సంవత్స రాలుగా వినాయకుని మండపాన్ని అంగరంగ వైభవంగా అలంకరించి వినాయకునికి ఘనంగా పూజ కార్య క్రమాలు నిర్వహిస్తూ నిమజ్జనం రోజు అన్నదాన కార్యక్రమాలు శక్తికి మించిన దైవ కార్యక్రమాలు చేస్తున్నారు, గురువారం రోజు వినాయకునికి చిన్న పెద్ద తేడా లేకుండా అందరూ సంతోషంగా పూజా కార్యక్రమాలలో పాల్గొని గణేష్ ఆశీస్సులు పొందారు, ఈ కార్యక్రమంలో కమిటీ నిర్వాహకులు జి.వి– చందు, దినేష్, భరత్, ధనుష్, హర్ష, సుమంత్, దోలస్ , తనీష్, నిఖిల్ , తేజ, రంజిత్, కిరణ్, అశ్విక్, పాల్గొన్నారు,

## వంగవీటి మోహన రంగా విగ్రహంపై దాడి అమానుషం

**జనసేన నాయకులు పాశం లక్ష్మీ నరసయ్య**



**దువ్వూరు, మేజర్‌న్యూస్ :** దివంగత వంగవీటి మోహన రంగా విగ్రహం పై పేడ తో దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలని మైదు కూరు నియోజక వర్గం జనసేన నాయకులు పాశం లక్ష్మీ నరసయ్య డిమాండ్ చేశారు. బుధవారం ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని వర్గాలు, కులాలు అభిమానించే వంగవీటి రంగానీ అవమాన పరుస్తూ కలిదిండి, రుద్రవరం లోనీ విగ్ర హాలకు పేడ కొట్టిన దుండగుల హేయమైన చర్య నుతీవ్రంగా ఖండిస్తూ, నిందితులను కఠినంగా శిక్షించాలని కోరారు. కూటమి ప్రభుత్వం లోవంగవీటి రంగా కి జరిగిన అవమానం ఇది అని ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూడవలసిన బాధ్యత పోలీసులకు, ప్రభుత్వంకు ఉందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్య క్రమంలో పలువురు బలిజ కులస్తులు,పాల్గొని తీవ్ర నిరసన తెలియజేశారు.

## బీటెక్ రవి దంపతులకు ముస్లిం మైనార్టీ నాయకులు సన్మానం





**సింహాద్రిపురం మేజర్‌న్యూస్ :** సింహాద్రిపురంలో మాజీ రాష్ట్ర మైనారిటీ సెల్ సెక్రెటరీ షబ్బీర్ ఆధ్వర్యంలో నూతనంగా ఎన్నికైన పులివెందుల నియోజకవర్గం మైనారిటీ హక్కుల పరిరక్షణ కమిటీ అధ్యక్షులు మహబూబ్ బాషా అలాగే కరిముల్లా,ధర్బార్ వల్లి, గౌస్, కరిముల్లా మహమ్మద్ గౌస్, అమీర్ ద్ధిన్,బాబా, ఫకృద్దీన్ మరియు తెలుగుదేశం పార్టీ నాయకులు మబుషరీఫ్, షరీఫ్, గంగాధర్ రెడ్డి,శివ, వీరందరూ కలిసి పులివెందుల తెలుగుదేశం పార్టీ నియోజకవర్గపు ఇంచార్జ్ అయినటువంటి మారెడ్డి రవీంద్రనాథ్ రెడ్డిని అలాగే జడ్పిటిసి మారెడ్డి లతా రెడ్డి కి రఘునాథ రెడ్డి కి సన్మానించడం జరిగింది. ఈ కమిటీ సభ్యులు కొన్ని మసీదులకు మౌజన్ ఇమాములకు జీతాలు ఇంకా మంజూరు కాలేదని కొత్త వాటికి మంజూరు చేయవలసిందిగా కోరారు. అలాగే ఈమధ్య ప్రారంభించిన నూతన ఆయేషా మసీదులో ఖాళీ స్థలం కలదు అందులో రెండు గదులను నిర్మించి ఇస్తే ఇక్కడ ఉన్నటువంటి చిన్న పిల్లలకు విద్యాబుద్ధులు నేర్పించడానికి వీలవుతుందని కాబట్టి రెండు రూములను మంజూరు చేయించవలసిందిగా ఈ ముస్లింలు కోరారు దానికి స్పందించిన. పులివెందుల ఇన్చార్జ్ మా రెడ్డి రవీంద్రారెడ్డి మీరు చెప్పిన పనులను చేయిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మైనారిటీ నాయకులు తదితరులు పాల్గొన్నారు

## పండుగలు సాంప్రదాయాలకు ప్రతిరూపాలు

**– డాక్టర్ నర్రెడ్డి తులసిరెడ్డి**

**వేంపల్లె మేజర్‌న్యూస్ :** పండుగలు మన సంస్కృతి, సాంప్రదాయాలకు ప్రతిరూపాలు, ప్రతిబింబాలని ఏపిసిసి ముఖ్య అధికార ప్రతినిధి డా.ఎన్ తులసిరెడ్డి అన్నారు. గురువారం పలు ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన వినాయక మండపాల్లో తులసిరెడ్డి ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. అలాగే భక్తుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొని ప్రారంభించారు. జడ్పీటీసీ రవికుమార్ రెడ్డి, వైకాపా కన్వీనర్ కె.చంద్రఓబుల్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు ధృవకుమార్ రెడ్డి, రామకృష్ణ, అమర్, ఉత్తన్న తదితరులు పాల్గొన్నారు.



## గణపతి పూజల్లో తులసిరెడ్డి



**వేంపల్లె మేజర్‌న్యూస్ :** స్థానిక పాతపేటలో ఏర్పాటు చేసిన గణపతి పూజ కార్యక్రమాల్లో ఏపిసిసి ముఖ్య అధికార ప్రతినిధి డా.ఎన్ తులసిరెడ్డి పాల్గొన్నారు. వినాయక చవితి సందర్భంగా కమీటీ సభ్యులు తులసిరెడ్డిని ఆహ్వానించారు. ఆయన ప్రత్యేక పూజల్లో పాల్గొని, అందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అమర్నాథరెడ్డి, ఉత్తన్న, నాగరాజు, రమణ, భక్తులు శివరామ్, కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.

## నూలు పూజ పవిత్రోత్సవాల్లో ఎమ్మెల్సీ ప్రత్యేక పూజలు



**పులివెందుల మేజర్‌న్యూస్ :** పులివెందుల్లోని శ్రీ రంగనాథ స్వామి వారి నూలు పూజా పవిత్రోత్సవాల్లో భాగంగా గురువారం ఉదయం రాయలసీమ పశ్చిమ పట్టభద్రుల ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి స్వామివారికి పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో భాగంగా ముందుగా ఎమ్మెల్సీ రాంగోపాల్ రెడ్డిని ఈవో వెంకటరమణ,ఆలయ చైర్మన్ సుధీకర్ రెడ్డి, ప్రధాన అర్చకులు కృష్ణరాజ్యశర్మల ఆధ్వర్యంలో స్వాగతం పలికి స్వాగతం పలికి రంగనాథ స్వామి కి విశేష పూజలు నిర్వహించి స్వామి వారి ఆశీస్సులు అందించి తీర్థ ప్రసాదాలను అర్చకులు కృష్ణరాజేష్ శర్మ అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ లో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలను ఇతర సేవా కార్య క్రమాలను ఎమ్మెల్సీ రాంగోపాల్ రెడ్డి ఈవోని అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్తలు బత్తల నాగశేకర్, కాంభోజి మల్లికార్జున, బసవరాజు ఉమామహేశ్వరి, దినేష్ మెడికల్ స్టోర్ యజమాని దినేష్ గుప్తా, సీనియర్ జర్నలిస్టు అల్లం రంగనాయకులు, టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాలను పరిశుభ్రంగా ఉంచాలి

**ఎంపీడీవో సి. రామకృష్ణ**




**దువ్వూరు, మేజర్‌న్యూస్ :** మండలంలోని గ్రామ పంచాయతీలలోని గ్రామాలను పరిశుభ్రంగా ఉంచాలని మండల అభివృద్ధి అధికారిసి. రామకృష్ణ పేర్కొన్నారు.గురువారం మండల పరిధిలోని చల్లబసాయపల్లె, గ్రామపంచాయతీలోని ఉన్న చెత్త నుండి సంపద తయారు చేసే కేంద్రంను పంచాయతీ కార్యదర్శి నరసింహారావు తో కలసి ఎంపీడీఓ రామకృష్ణ పరిశీలించారు.ఈ సందర్భంగా ఎంపీడీవో రామకృష్ణ మాట్లాడుతూ గ్రామాలను పరిశుభ్రంగా ఉంచాలని ఎక్కడపడితే అక్కడ చిత్త వేయకుండా చెత్త బండ్లను వీధి వీధికి తీసుకెళ్లాలని ఆయన అంబాసిడర్లకు సలహాలు సూచనలు ఇచ్చారు. గ్రామాలలో చెత్త పేరు కోవడం వల్ల దోమలు విపరీతంగా పెరిగి ప్రజలకు జబ్బులు వచ్చే అవకాశం ఉందని, కచ్చితంగా చెత్త ఉండే చోట చెత్తను తొలగించి బ్లీచింగ్ పౌడర్ వేయాలని సూచించా రు. కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్యదర్శి నరసింహారావు, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రజలు కష్టాల్లో ఉన్నప్పుడల్లా సీఎం రిలీఫ్ ఫండ్ భరోసా



**పులివెందుల మేజర్‌న్యూస్ :** పులివెందుల నియోజకవర్గం సింహాద్రిపురం మండలం పైడిపాలెం గ్రామానికి చెందిన మహమ్మద్ రఫీ కి మొత్తం రూ. 4,32,190/- చెక్కును సీఎం రిలీఫ్ ఫండ్ నుండి అందజేయడం జరిగింది. ఈ చెక్కును పులివెందుల జడ్పీటీసీ మారెడ్డి లతా రెడ్డి స్వయంగా అందజేశారు. ఈ సందర్భంగా లతా రెడ్డి మాట్లాడుతూ "ప్రజలు కష్టాల్లో ఉన్నప్పుడల్లా సీఎం రిలీఫ్ ఫండ్ భరోసా కలిగించే సాధనమై నిలుస్తోంది. సీఎం నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో కూటమి ప్రభుత్వం ఎల్లప్పుడూ ప్రజలతో పాటు నిలుస్తుంది," అని తెలిపారు. అలాగే, ఈ సహాయం చేసిన పులివెందుల టీడీపీ ఇంచార్జ్ బీటెక్ రవి కి అమూల్యమైన సహాయం చేసిన సీఎం నారా చంద్రబాబు కి హృదయపూర్వక ధన్యవాదాలు, తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## స్వామిత్వ రీ సర్వే (క్యూజిఐఎస్)పై సచివాలయ సిబ్బందికి శిక్షణ



**చెన్నూరు మేజర్‌న్యూస్ :** స్వామిత్వ రీ సర్వే ద్వారా గ్రామాల్లో భూమి సర్వేలు నిర్వహించి,గృహాలకు హక్కు పత్రాలు ఇచ్చేందుకు చేస్తున్న సర్వేలో భాగంగా ఉన్నత అధికారుల ఆదేశాల మేరకు మండలంలోని అన్ని గ్రామాల సచివాలయ పంచాయతీ కార్యదర్శులకు,డిజిటల్ అసిస్టెంట్లకు,ఇంజనీరింగ్ అసిస్టెంట్లకు,గ్రామ సర్వేయర్లకు గురువారం డిప్యూటీ ఎంపిడిఓ సురేష్ బాబు ఆధ్వర్యంలో మండల పరిషత్ కార్యాలయ సభ భవనంలో క్యూజిఐఎస్ (క్వాంటుం జియోగ్రఫిక్ ఇన్ఫర్మేషన్ సిస్టం) అనే ఓపెన్ సోర్స్ సాఫ్ట్‌వేర్ ఎలా ఉపయోగించాలని సచివాలయ సిబ్బందికి శిక్షణ ఇచ్చి సాఫ్ట్వేర్ పై అవగాహనా కల్పించారు. ఈ సందర్భంగా ఒక్కో సచివాలయ సిబ్బందిని ఒక్కో గ్రూప్ గా ఏర్పాటు చేసి పూర్తిగా శిక్షణ ఇవ్వడం జరిగిందని వారికీ క్యూజిఐఎస్ పై ఉన్న సందేహాలను నివృత్తి చేయడం జరిగిందని డిప్యూటీ ఎంపిడిఓ తెలిపారు. ఎవ్వరు సర్వేలో అలసత్వం వహించకుండా సర్వేను పక్కాగా త్వరగా పూర్తి చేయాలనీ సూచించారు.

## వైద్య ఖర్చుల నిమిత్తం ఎల్ఓసి మంజూరు

– అధైర్య పడోద్దు.. అండగా ఉంటామని బిటెక్ రవి హామీ



**వేంపల్లె మేజర్‌న్యూస్ :** స్థానిక నివాసైన పఠాన్ బాబా భార్య ఇటీవల బ్రైన్ స్ట్రోక్ వచ్చింది. తిరుపతి హాస్పిటల్ లో తమ వద్ద ఉన్న సొంత ఖర్చులతో వైద్యం చేయించారు. అయితే జబ్బు నయం కాకపోవడం, తమ వద్ద ఆర్థిక స్థోమత లేదని ఈ విషయాన్ని టిడిపి సీనియర్ నాయకుడు, మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ మహమ్మద్ షబ్బీర్ ని కలిసి విన్నవించుకున్నారు. దీంతో షబ్బీర్, టిడిపి నియోజకవర్గ ఇంచార్జీ బిటెక్ రవి దృష్టికి తీసుకెళ్లారు. స్పందించిన ఆయన వైద్య ఖర్చుల నిమిత్తం ప్రభుత్వం ద్వారా రూ. 4 లక్షలు ఎల్ఓసి మంజూరు చేయించారు. అలాగే అధైర్య పడోద్దని, అండగా ఉంటామని బిటెక్ రవి హామీ ఇచ్చారు. బిటెక్ రవి, షబ్బీర్ లకు, ప్రభుత్వానికి పఠాన్ బాబా ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ యువ నాయకుడు గంగాధర్ రెడ్డి, మాబుషరీఫ్, శివశంకర్, తక్కెల షరీఫ్, లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన దివ్యాంగుల పెన్షన్లను పునరుద్ధరించండి

బోగస్ పెన్షన్లపై ఉక్కు పాదం మోపండి. – కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు అన్వర్ డిమాండ్

**పోరుమామిళ్ల మేజర్‌న్యూస్ :** కూటమి ప్రభుత్వానికి దివ్యాంగులపై మానవత్వం, కనికరం లేకుండా వారి పొట్ట కొట్టాలని చూడటం, వికలాంగుల జీవితాల్లో వెలుగులు నింపాల్సింది పోయి చీకటి నింపడం దుర్మార్గం అని పోరుమామిళ్ల కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు అన్వర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. కడప జిల్లా పోరుమామిళ్ల పట్టణంలోని బేస్తవీధిలో నివాసం ఉంటున్న కనమర్ల పూటి నాగరాజు అనే దివ్యాంగుడు రి వెరిఫికేషన్ లో పెన్షన్ కోల్పోయాడు. అన్వర్ అతని ఇంటికి వెళ్లి వారి స్థితిగతులను పరిశీలించడం జరిగింది. అనంతరం ఆయన మాట్లాడుతూ నాగరాజు లాంటి అర్హులైన దివ్యాంగులు రాష్ట్రవ్యాప్తంగా అనేకమంది ఉన్నారని గుర్తు చేశారు. అర్హులైన దివ్యాంగుల పెన్షన్లు తొలగించాలని చూడటం దారుణమని ఆగ్రహం వ్యక్తం చేశారు. అనర్హత పేరుతో 20 ఏళ్ల నుంచి పెన్షన్ తో జీవనం గడుపుతున్న వారికి సైతం రద్దు చేయాలని చూడటం సిగ్గుచేటని ఆయన పేర్కొన్నారు. బోగస్ పెన్షన్లు గుర్తించి తీసివేయడం మంచిదే అన్నారు. నకిలీ వికలాంగుల సర్టిఫికెట్లు పొంది, వారి ముసుగులో అక్రమంగా పెన్షన్లు తీసుకుంటున్న అనర్హులను గుర్తించాలని, అలాగే నకిలీ సర్టిఫికెట్లు ఇస్తున్న



వైద్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. కానీ రీ వెరిఫికేషన్ పేరిట అర్హులను సైతం అనర్హులుగా పరిగణించడం పద్ధతి కాదని, నోటీసులు ఇచ్చి తొలగించిన వికలాంగుల పెన్షన్ లలో అర్హులే ఎక్కువ మంది ఉన్నారని ఆయన అన్నారు. అనర్హులుగా గుర్తించిన జాబితాపై మళ్ళీ రీవెరిఫికేషన్ చేసి, అర్హులకు న్యాయం చేసి వెంటనే వారి పెన్షన్లు పునరుద్ధరించాలని ప్రభుత్వానికి ఆయన విజ్ఞప్తి చేశారు.

## విజయదుర్గా కాలనీలో వినాయక చవితి ఉత్సవాలు



**కడప టౌన్, మేజర్‌న్యూస్ :** నగరంలోని విజయ దుర్గ కాలనీలోని 4వ రోడ్డు లో శ్రీ వరసిద్ధి వినాయక చవితి ఉత్సవాలను పురస్కరించుకొని 23వ వార్షికోత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విజయ దుర్గా దేవి ఆలయం వ్యవస్థాపకులు సూధా దుర్గా మల్లికార్జున రావు, దుర్గాప్రసాద్ లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పూజా కార్యక్రమాలు నిర్వహించి, భక్తులకు తీర్థప్రసాదాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కాలనీ ప్రముఖులు గోవిందు నాగరాజు, ఆర్ సుధాకర్, ఏసీ కొండారెడ్డి, పల్లా రాధాకృష్ణ, సిఆర్ఐ సునీల్ జయంత్, సంగినాదం ఆంజనేయులు, రామయ్య చిట్ ఫండ్స్ అధినేత రమేష్, రాజారెడ్డి, సుదర్శన్ రెడ్డి, తిమ్మారెడ్డి సాంబశివరెడ్డి, సుబ్బన్న, గుత్తి వేణు, రఘునాథ్ నాయుడు, విజయదుర్గా కాలనీ వాసుల ప్రజలు, భక్తులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని పూజా కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు.

## విగ్రహాల నిమజ్జనానికి ఏర్పాట్లు పరిశీలన

సిఐ షేక్ రోషన్



**కమలాపురం మేజర్‌న్యూస్ :** పెన్నా నది వద్ద గణేష్ విగ్రహాల నిమజ్జనం ఏర్పాట్లను లైటింగ్ కొరకు పనులను అన్ని ఏర్పాట్లను చేస్తున్నామని సీఐ రోషన్ తెలిపారు. గురువారం కమలాపురం పరిధిలోని పెన్నా నది సమీపంలో నిమజ్జనం చేసే స్థలాన్ని పరిశీలించిన ఎస్సై విద్యాసాగర్, ట్రైనింగ్,ఎస్ఐ సూర్యనారాయణ రెడ్డి. ఎలక్ట్రికల్ ఏడి తో కలిసి పరిశీలించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గణేష్ నిమజ్జనానికి వచ్చే వాహనాలు ఎటువైపు నుండి ఎటువైపు వెళ్ళాలి నిమజ్జనం ఎలా చేయాలి నిమజ్జనానికి లేట్ అయితే అక్కడ లైటింగ్ ఏర్పాటును చేయడానికి అధికారులు సమన్వయంతో పరిశీలించామన్నారు నిమజ్జనం జరిగే సమయంలో నిమజ్జనానికి వచ్చిన వారు జాగ్రత్తగా ఉండి నిమజ్జనాన్ని పూర్తి చేసుకొని సంతోషంగా ఇంటికి వెళ్లాలని వారు తెలిపారు. ఎటువంటి అవాంఛనీయు సంఘటనలు జరగకుండా ఎక్కడైనా ఏమైనా జరిగే సమస్యలున్న ముందుగానే తమ దృష్టికి తీసుకురావాలని వాటిని పరిష్కరిస్తామని అధికారులు తెలిపారు, అధికారులు చెప్పినటువంటి సూచనలను ప్రతి ఒక్కరు పాటించి పండుగను కుల మతాలకు అతీతంగా సంతోషంగా జరుపుకోవాలని తెలిపారు.

# బుట్ట విద్యుత్ అలంకరణ ఆదరహో

ప్రత్యేక పూజలు నిర్వహించిన – టిడిపి రాష్ట్ర పొలిటి బ్యూరో సభ్యుడు శ్రీనివాసరెడ్డి, ఎమ్మెల్యే మాధవి



**కడప రూరల్ మేజర్‌న్యూస్ :** వినాయక చవితి పండుగను ప్రజలు ఘనంగా జరుపు కున్నారు. ఎక్కడ చూసినా స్వామివారి మండపాలు రకరకాల రంగుల కాంతులతో విరాజిల్లు తున్నాయి. రెండో రోజు గురు వారం ఉదయం తెల్లవారు జామున నుండే మండపాల్లో స్వామివారికి అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించగా భక్తులు కాయ కర్పూరాలు సమర్పించి ముక్కుకున్నారు. మండపాల వద్ద భక్తులు స్వామివారి ప్రసాదంగా పులిహోర, కేసరి, పెరుగన్నం, చిత్రాణం, సెనగ గుగుళ్ళు, బెల్లం అన్నం పంపిణీ చేసి భక్తిని చాటుకున్నారు. మండపాల వద్ద పిల్లల సందడి చోటు చేసుకుంది. శారద నిలయం వద్ద ఏర్పాటుచేసిన గణనాథుని మండప విద్యుత్ అలంకరణ పలువురుని ఆకర్షింప చేస్తుంది. కళాశాల నుండి వాసవి అపార్ట్మెంట్ వరకు రోడ్డు పొడవున వేలాడుతున్న వెదురు గంపల విద్యుత్ అలంకరణ ప్రత్యేకత సంతరించుకుంది. గంప కు మధ్యలో విద్యుత్ బల్బు, గంప కు మూడుచోట్ల వేలాడుతున్న గంటలు రాత్రి సమయంలో మరింత విద్యుత్ కాంతులతో ఆ వీధి, స్వామివారి మండపం సోబిల్లుతుంది. కడప



ఎమ్మెల్యే రెడ్డప్ప గారి మాధవి, రాష్ట్ర పొలిట్ బ్యూరో సభ్యుడు శ్రీనివాసరెడ్డి పలు మండపాల్లో స్వామి వారికి ప్రత్యేక పూజలు అర్చకునిచే నిర్వహింప చేశారు. అర్చకులు స్వామివారి తీర్థ ప్రసాదాలు వారికి అందించి ఆశీర్వదించారు. అనంతరం డివిజన్ లోని నాయకులు వారిని దుశ్యాలువాలతో ఘనంగా సత్కరించారు.

# కూల్ కోర్టుపై చర్యలు తీసుకోవాలి

**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్ :** శ్రీరాములపేట వాసులకు ఇబ్బందికరంగా మారిన కూల్ కోర్టు పై చర్యలు తీసుకోవాలని శ్రీరాములపేట వాసులు కోరారు. గురువారం వారు ఈ విషయమై స్థానిక మున్సిపల్ కార్యాలయం వద్ద నిరసన వ్యక్తం చేసి, మున్సిపల్ కమిషనర్ చింతా రవిచంద్రారెడ్డికి వినతిపత్రం అందజేశారు. అనంతరం మాట్లాడుతూ గాంధీ రోడ్డు లోని 8/10 డోర్ నంబర్ లో వున్న కూల్ కోర్ట్ రెస్టారెంటు అండ్ ఐస్క్రీమ్ పార్లర్ పొడవుగా ఉండి శ్రీరాములపేట లోనికి ఈ రెస్టారెంటు వెనక భాగాన ఒక చిన్న రాక పోకల రస్తా వుందని, ఈ రస్తా వెనుక భాగాన రెస్టారెంటు కిచెన్, దీనికి ఎగ్జాస్ట్ ఫ్యాన్స్ లోపల భాగానికి ఏర్పాటు చేసుకోవాల్సి వుండగా, వీధి లోకి ఏర్పాటు చేశారని వివరించారు. దీని వలన హొటల్ నుంచి కలుషితం, దుర్గందం, వేడిగాలి రావడం వలన వార్డు లో ఉన్న పిల్లలు, పెద్దలు మరియు వృద్దులు శ్వాసకోస సమస్య వలన ఇబ్బందులు పడుతున్నారు ఆవేదన వ్యక్తం చేశారు. అక్కడ నివాసం ఉంటున్న వారు ఖాళి చేసి వేరే చోటికి పోవుచున్నారని, అంతేకాక రోడ్డును ఆక్రమించి అరుగులు వేసుకొని అక్కడే కూరగాయలు కట్ చేసుకోవడం వలన ప్రజల రాకపోకలకు తీవ్ర ఇబ్బంది గా మారిందని వాపోయారు. ఈ రెస్టారెంటు ఎగ్జాస్ట్ ఫ్యాన్స్ వలన తీవ్ర అసౌకర్యంగా ఉన్నదని, అంతే కాకుండా ప్రభుత్వ కాలువను పూడ్చి జనరేటర్ ఏర్పాటు చేసుకోవడం వలన కాలువలు పూడిపోవడం డ్రైనేజ్ పోవుటకు వీలు లేకుండా పోయిందని వివరించారు. రెస్టారెంటు



యాజమాన్యం నిబందనలకు వెతిరేకంగా వ్యహరిస్తూ ప్రజలకు తీవ్ర అనారోగ్య మరియు అసౌకర్య పరిస్తితులు కల్పిస్తూ ఉన్నారని తెలిపారు. ఈ రెస్టారెంటు పై తగు చర్యులు తీసుకోని పెరె చోటికి మర్చి ప్రజలకు రాక పోకలు మరియు అనారోగ్య బారిన పడకుండా ప్రజలకు న్యాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో శ్రీరాములపేట వాసులు లక్ష్మిదేవి, సుబ్బారావు, దేవి, కల్యాణి, త్రివేణి, పద్మావతి, హైమావతి, రాంబాబు, రమణమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ముస్లిం మైనార్టీల అభివృద్ధికి కృషి చేస్తాం

### టిడిపి ఇంఛార్జి బిటెక్ రవి



**వేంపల్లె మేజర్‌న్యూస్ :** ముస్లిం మైనార్టీల అభివృద్ధికి కృషి చేస్తామని తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇంచార్జీ మారెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి (బిటెక్ రవి) అన్నారు. గురువారం మైనారిటీ సెల్ మాజీ కార్యదర్శి షబ్బీర్ ఆధ్వర్యంలో మైనారిటీ హక్కుల పరిరక్షణ సమితి సభ్యులు బిటెక్ రవిని కలిశారు. అనంతరం బిటెక్ రవి, జడ్పీటీసీ లతారెడ్డి, వేంపల్లె మండల పరిశీలకుడు రఘునాథ్ రెడ్డి లకు దుశ్శాలువతో సన్మానించారు. ఈ సందర్భంగా కొంతమంది ఇమామ్, మౌజన్ లకు గౌరవవేతనం మంజూరు కాలేదని, అందుకు కృషి చేయాలని బిటెక్ రవిని కోరారు. అలాగే వేంపల్లె పట్టణంలోనీ నూతనంగా నిర్మితమైన ఆయేషా మసీదు నందు ఖాళీ స్థలం ఉందని, అక్కడ గదులు ఏర్పాటు చేస్తే చిన్నపిల్లలకు విద్యాబుద్ధులు నేర్పించవచ్చని విన్నవించారు. దీంతో స్పందించిన ఆయన అందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఆ సమితి అధ్యక్షుడు మహబూబ్ బాషా, కరిముల్లా, దర్బార్, గౌస్, మహమ్మద్ గౌస్, అమీరుద్దీన్, బాబా, ఫకృద్దీన్, టిడిపి నాయకులు మాబుషరీఫ్, గంగాధర్ రెడ్డి, శివ పాల్గొన్నారు.

## వినాయక నిమజ్జనానికి సర్వం సిద్ధం

### సర్పంచ్ యనమల సుధాకర్ మరియు పోలీసులు



**పోరుమామిళ్ల మేజర్‌న్యూస్ :** పోరుమామిళ్ల పట్టణంలోని మల్ల కత్తువ వద్ద వినాయకుడి నిమజ్జనానికి మేజర్ పంచాయతీ సర్పంచ్ యనమల సుధాకర్ తన సొంత నిధులతో పోలీస్ వారి సహకారంతో ఏర్పాట్లను సిద్ధం చేశారు. పోరుమామిళ్ల పట్టణం మరియు తదితర ప్రాంతాల నుండి వినాయకుడి విగ్రహాలు నిమజ్జనం చేసేందుకు మల్లకత్తవ వద్దకు తీసుకువస్తారు. రోడ్డుకు ఇరువైపుల జెసిబి తో కంపచెట్లు తొలగించి అక్కడ జనరేటర్ లైటింగ్ ఏర్పాట్లు, క్రేన్ సహాయంతో వినాయకుడి నిమజ్జనం మరియు ప్రజలు ఎలాంటి ఇబ్బందులు పడకుండా సర్పంచ్ అన్ని ఏర్పాట్లు చేశారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ మల్లికార్జున, కానిస్టేబుల్ లు, మాజీ ఉపసర్పంచ్ షరీఫ్ రైతులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు విద్యా సామాగ్రి పంపిణీ



**ఖాజీపేట మేజర్‌న్యూస్ :** ఖాజీపేట మండల పరిధిలోని నాగసానిపల్లి మండల పరిషత్ మోడల్ ప్రాథమిక పాఠశాల నందు కన్నెబోయిన ఓబన్న గారి జ్ఞాపకార్థం కుటుంబ సభ్యులు ఓబులేసు యశోద లు పిల్లలందరికీ నోట్ పుస్తకాలు ,పెన్నులు ,క్రీడాసామాగ్రి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఓబులేసు మాట్లాడుతూ విద్యార్థులకు అవసరమైన విద్యాసామాగ్రిని అందించటం ఆనందకరంగా ఉందనీ విద్యార్థులందరూ క్రమశిక్షణతో కూడిన విద్యను అభ్యసించి ఉన్నత స్థితి కి చేరాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు సుబ్బరాయుడు ,ఉపాధ్యాయులు వీరనారాయణ, శ్రీలత, గ్రామ నాయకులు సుధాకర్, నాగరాజు, సూర్య నారాయణ, ఎన్వీయస్, ప్రసాద్, సిద్దం సూరయ్య, గురుడు పాల్గొన్నారు.

## మైత్రి లే ఔట్ గణేశుని దర్శించుకున్న బీటెక్ రవి దంపతులు



పులివెందుల మేజర్‌న్యూస్ : పులివెందుల మున్సిపల్ పరిధిలోని మైత్రి లే ఔట్ టెంపుల్ నందు గణేష్ మహరాజ్ విగ్రహం వద్ద బీటెక్ రవి దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు . ఈ కార్యక్రమాల్లో భాగంగా బుధవారం మైత్రి లేఔట్ గణేష్ మహారాజ్ కమిటీ నిర్వాహకులు ఆహ్వానం మేరకుపులివెందుల టీడీపీ ఇంచార్జ్ బీటెక్ రవి , పులివెందుల జడ్పీటీసీ మారెడ్డి లతా రెడ్డివీరు ఇరువురు కుటుంబ సమేతంగా విగ్నేశ్వరుని దర్శించుకుని, భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహించి గణనాథుని ఆశీస్సులు పొందారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మైత్రి లే ఔట్ లో ఏర్పాటు చేసిన గణపతి విగ్రహాన్ని దర్శించుకుని, పట్టణ ప్రజల శ్రేయస్సు కోసం, రాష్ట్రం అభివృద్ధి కోసం, ప్రజల ఆరోగ్యం ఐశ్వర్యం కోసం, పులివెందుల అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తామని గణనాయకునికి ప్రార్థనలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో భక్తులు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొని పూజా కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు.

## నిమజ్జనం సందర్భంగా ఉత్సవ కమిటీ సభ్యులు జాగ్రత్తలు తీసుకోవాలి

**అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ట్రాఫిక్ అంతరాయం కలిగించకుండా నిమజ్జ కార్యక్రమం జయప్రదం చేసుకోవాలి - బద్వేల్ అర్బన్ సిఐ లింగప్ప**

**బద్వేల్ మేజర్‌న్యూస్ :** బద్వేల్పట్టణ ప్రాంత ప్రజలకు మరియుబద్వేల్ పట్టణ వినాయక ఉత్సవ కమిటీ నిర్వాహకులకు బద్వేల్ అర్బన్ పోలీస్ శాఖ వారి విజ్ఞప్తి పట్టణంలోని వినాయక చవితి ఉత్సవాల సందర్భంగా మూడవరోజు ఉత్సవ కమిటీల ఆధ్వర్యంలో నిమజ్జన కార్యక్రమం సందర్భంగా ఉత్సవ కమిటీ సభ్యులు జాగ్రత్తలు తీసుకోవాలి..బద్వేల్ అర్బన్ సిఐ లింగప్ప తెలిపారు. అదేవిధంగా స్వామివారి నిమజ్జనం సందర్భంగాశాంతిభద్రతలకు ఎలాంటి ఆటంకాలు లేకుండా ఆనందోత్సవాల నడుమ వినాయక ఉత్సవ కమిటీ సభ్యులు నిమజ్జనం కార్యక్రమాన్ని ఆనందంగా గడపాలి బద్వేల్ అర్బన్ సీఐ లింగప్ప తెలిపారు.రేపు వినాయక నిమజ్జనం సందర్భంగా ప్రతి విగ్రహంతో పాటు వాలంటీర్లు, కమిటీ మెంబర్లు ఉండి, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా జాగ్రత్తగా చూసుకుంటూ, రోడ్డుపై ట్రాఫిక్ పరంగా ప్రజలకు వాహనదారులకుఎలాంటి అవాంతరము కలగజేయకుండా, రోడ్డుపై వెళ్ళు వాహనాలకు అడ్డు రాకుండా నిమజ్జనం కార్యక్రమాన్ని జరుపుకోవాలని , నిర్వాహకులు ముఖ్య గమనిక బద్వేల్ పట్టణ పరిధిలోని లక్ష్మీ పాలెం సమీపంలో ఉన్న పెద్ద చెరువు నందు నీళ్లు లేనందున పట్టణంలోని అన్ని విగ్రహాలను వినాయకుని నిమజ్జనం చేసే ఉత్సవ కమిటీ సభ్యులు గమనించి పెన్నా నది, సిద్ధవటం నందు లేదా కొంగల వీడు బ్రిడ్జి నందు నిమజ్జనం చేయవలసిందిగా బద్వేల్ పోలీసు వారు తెలియ జేస్తున్నారు. ఇందుకు వినాయక ఉత్సవ కమిటీ నిర్వాహకులు వాలంటీర్స్ ప్రజలందరూ సహకరించి ఈ నిమజ్జనం కార్యక్రమంను విజయవంతం చేయవలసిందిగా బద్వేల్ పోలీస్ వారు విజ్ఞప్తి చేస్తున్నట్లు సిఐ తెలిపారు. విగ్రహాలు నిమజ్జనం చేసేటప్పుడు నది తీరాన వాలంటీర్స్ అప్రమత్తంగా ఉండి నిమజ్జన కార్యక్రమాలను ఆనందోత్సవాల నడుమ జరుపుకొని తమ తమ ఇళ్లకు తగు జాగ్రత్తలు తీసుకొని రావాలని బద్వేల్ పోలీస్ శాఖ వారు కోరారు.



## వినాయక నిమజ్జనం రోజు జాగ్రత్తలు పాటించండి

### సర్కిల్ ఇన్స్పెక్టర్ డి శ్రీనివాసులు



**కలసపాడు మేజర్‌న్యూస్ :** కలసపాడు మండలంలోని స్థానిక కలసపాడు పోలీస్ స్టేషన్లో గురువారం సర్కిల్ ఇన్స్పెక్టర్ డి శ్రీనివాసులు విలేకరుల సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వినాయక విగ్రహాలు రోడ్డుకు అడ్డం లేకుండా ట్రాఫిక్ ఎటువంటి అంతరాయం లేకుండా వినాయక ఊరేగింపును జరుపుకోవాలని మండపాల వద్ద , ఊరేగింపు లలో అసభ్యకరమైన పాటలు పెట్టరాదు దైవభక్తితో కూడిన పాటలు మాత్రమే పెట్టవలెను రాజకీయ ప్రకటన లు, పాటలు పెట్టరాదు మండపాలు వద్ద మద్యం తాగిన వారిని అనుమతించ రాదు మండపానికి వచ్చే మహిళలతో అసభ్యంగా ప్రవర్తించరాదు నిమజ్జనం కు వెళ్ళేటప్పుడు ట్రాక్టర్ల పైన చిన్న పిల్లల్ని, మద్యం తాగిన వారిని ఎక్కించరాదు మద్యం తాగిన వారికి డ్రైవింగ్ ఇవ్వరాదు ఊరేగింపు లలో డీజె లకు అనుమతి లేదు పోలీస్ లు అనుమతించిన మార్గం లోనే ఊరేగింపు జరగాలి నిమజ్జనం సమయం లో నీటిలోకి దిగినప్పుడు మద్యం సేవించిన వారిని, చిన్నపిల్లలను నిమజ్జనానికి దూరంగా ఉంచాలి నిమజ్జనం సూర్యాస్తమయం లోపుగా ముగించాలి ఈ కార్యక్రమంలో కలసపాడు ఎస్సై తిమోతి పాల్గొన్నారు

## లోహియా నగర్ వద్ద స్పీడు బ్రేకర్లు వేయాలి

### జిల్లా అధ్యక్షుడు ధూపం రాజు

**కడప టౌన్, మేజర్‌న్యూస్ :** కడప నగర పరిధిలోని బిల్టప్ కు కూత వేటు దూరంలో ఉన్న లోహియా నగర్, రియాజ్ థియేటర్ వద్ద స్పీడు బ్రేకర్లు వేసి ప్రమాదాలను నివారించాలని బుడగ జంగం సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు ధూపం రాజు అధికారులను కోరారు.గురువారం ఆయన రియాజ్ థియేటర్ వద్ద మీడియాతో మాట్లా డారు . రోడ్డు దాటే సమయంలో ప్రతి నిత్యం వృద్ధులు, విద్యార్థులు ప్రమాదాలకు గురి అవుతున్నారని వాపోయా రు.ఇటీవల తన తండ్రి కూడా ఇక్కడ ప్రమాదానికి గురై ఆసుప త్రిలో నెల రోజుల పాటు చికిత్స పొందారని ఆవేదన వ్యక్తంచే శారు. కావున అధికారులు ఈ ప్రాంతం పై దృష్టి సారించి స్పీడ్ బ్రేకర్స్ వేసి ప్రమాదాలను నివారించేందుకు చర్యలు తీసుకోవాలని కోరారూ

## ఘనంగా ఎంపీ అవినాష్ జన్మదిన వేడుకలు

### కేక్ కట్ చేసి సంబరాలు



**వేంపల్లె మేజర్‌న్యూస్ :** కడప ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి జన్మదిన వేడుకలను ఆ పార్టీ శ్రేణులు ఘనంగా నిర్వహించారు. బుధవారం స్థానిక పార్టీ కార్యాలయంలో నాయకులు, కార్యకర్తల మధ్య కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. కడప పార్లమెంట్ పరిధిలోని నియోజకవర్గాల అభివృద్ధికి ఆయన కృషి ఎనలేనిదని, ప్రజా సమస్యల పరిష్కారం కోసం అహర్నిశలు శ్రమించే తత్వం ఎంపీ అవినాష్ రెడ్డి దని కొనియాడారు. మరిన్ని వేడుకలు జరుపుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ రవికుమార్ రెడ్డి, కన్వీనర్ చంద్రఓబుల్ రెడ్డి, నాయకులు రామచంద్రారెడ్డి, మునీర్, రవిశంకర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## వైయస్ అవినాష్ రెడ్డి జన్మదిన సేవా కార్యక్రమాలు

### ఘనంగా వైయస్ అవినాష్ రెడ్డి జన్మదిన వేడుకలు



**పులివెందుల మేజర్‌న్యూస్ :** కడప పార్లమెంట్ సభ్యులు వైయస్ అవినాష్ రెడ్డి 42 వ పుట్టినరోజు సందర్భంగా వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ గోటూరు చిన్నప్ప ఆధ్వర్యంలో ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి లోని రోగులకు చిన్నప్ప చేతులమీదుగా పండ్లు, బ్రెడ్ లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అందరికీ సుపరిచితుడు శ్రేయోభిలాషి అందరివాడు అయినటువంటి ఎంపీ అవినాష్ రెడ్డి ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకుంటూ ప్రజాక్షేత్రంలో ప్రజలకు సేవలు అందించే విధంగా ఈ వినాయక చవితి పండుగ పర్వదినాన గణనాథుడు ఆశీర్వదించాలని కోరుకుంటూ ఆయన జన్మదిన పలు సేవా కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమం లో కౌన్సిలర్ లు కోడి రమణ, కిషోర్,వైకాపా నాయకులు కోళ్ల భాస్కర్, మూర్తి, ఆది రెడ్డి, కార్తీక్, విజయ్, ఫైర్ రామక్రిష్ణ, ఆనంద్, రఫీ, మోహన్, పవన్ తదితరులు పాల్గొన్నారు

## అంధుల ఆశ్రమంలో ఎంపీ అవినాష్ రెడ్డి జన్మదిన వేడుకలు



**పులివెందుల మేజర్‌న్యూస్ :** పులివెందుల పట్టణం కచేరీ రోడ్ గీత మందిరం పక్కన శ్రీ వీర నారాయణా స్వామి అంధుల ఆశ్రమం లో జిల్లా ఎంపీ వైయస్ అవినాష్ రెడ్డి 42పుట్టిన రోజు సందర్భంగా గౌరీగాల్ల పుల్లయ్య అద్వర్యయం ముఖ్య అతిథిగా అంకి రెడ్డి సురేష్ రెడ్డి ) మాజీ వెర్ హౌసింగ్ కార్పొరేషన్ డైరెక్టర్)) రమణ రెడ్డి ((కృష్ణ గారి పల్లి సర్పంచ్)హాజరయ్యారు ముందుగా కేకు కటింగ్ చేసి అంధులు కు పంచారు. అనంతరం అన్నదానం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమం లో ప్రసాద్ రెడ్డి,హరీష్ కుమార్ రెడ్డి,రంగ నాథ్ రెడ్డి, జయ రాములు,నాగేశ్వర, పుల్లయ్య, ఉత్తయ, ఓబులేసు, రామ్మోహన్, దర్మ్మ తేజ,లక్ష్మి నారాయణ, పూర్ణ శేకర్, కైలాష్ ఆశ్రమ నిర్వాహకులు అనిమేల రామ్మోహన తదితరులు పాల్గొన్నారు.

## 21వ వార్డులో ఎంపీ అవినాష్ రెడ్డి జన్మదిన వేడుకలు



**పులివెందుల మేజర్‌న్యూస్ :** పులివెందుల మున్సిపాలిటీ పరిధిలోని 21వ వార్డులో కౌన్సిలర్ కోడి రమణ, హాల్ గంగాధర్ రెడ్డిల ఆధ్వర్యంలో జిల్లా ఎంపీ అవినాష్ రెడ్డి 42వ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా చౌడమ్మ బజార్లో వినాయక చవితిని పండుగలు పురస్కరించుకొని మరియు జిల్లా ఎంపీ అవినాష్ రెడ్డి జన్మదిన పురస్కరించుకొని, ముందుగా గణనాథునికి ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం 21వ వార్డులో వార్డ్ ప్రజల మధ్య భారీ కేక్ ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమాలకు ముఖ్య అతిథులుగా పులివెందుల మున్సిపల్ ఇంచార్జ్ వైయస్ మనోహర్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్, పులివెందుల పట్టణ వైకాపా కన్వీనర్ హాల్ గంగాధర్ రెడ్డి, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ చిన్నప్ప నాలుగో వార్డ్ కౌన్సిలర్ పార్నపల్లి కిషోర్ వార్డు ప్రజలు కేక్ కట్ చేసి ఎంపీ అవినాష్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ప్రముఖులు మాట్లాడుతూ జిల్లా ఎంపీ అవినాష్ రెడ్డి ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకుంటూ ప్రజాక్షేత్రంలో ప్రజలకు సేవలు అందించే విధంగా ఆ గణనాథుడు ఆశీర్వదించాలని కోరుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో వార్డు ప్రజలు వైకాపా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సేవకునికి జన్మదిన శుభాకాంక్షలు



**సింహాద్రిపురం మేజర్‌న్యూస్ :** అనునిత్యం ప్రజల కోసం ప్రజాసేవ కోసం పాటుపడే వ్యక్తి ఎంపీ అవినాష్ రెడ్డి కి జన్మదిన శుభాకాంక్షలు మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ రామ్మోహన్ రెడ్డి తెలిపారు ఈ కార్యక్రమంలో భాగంగా వినాయక చవితి పండుగను పురస్కరించుకొని మరియు ఎంపీ అవినాష్ రెడ్డి 42వ జన్మదినాన్ని పురస్కరించుకుని సింహాద్రిపురం మండల కేంద్రంలో అభిమానులు కార్యకర్తల సమక్షంలో వైఎస్ అవినాష్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేసి కేక్ కట్ చేసి స్వీట్ పంపిణీ చేయడం జరిగింది .ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ వి రామ్మోహన్ రెడ్డి , వైస్సార్సీపీ సీనియర్ నాయకులు వి రాజగోపాల్ రెడ్డి , వైస్సార్సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి బి ఎమ్ బ్రహ్మానంద రెడ్డి , మైనారిటీ తాలూకా అధ్యక్షుడు ముల్లా బసీర్ , ఎంపీటీసీ ముల్లా జాఫర్ , సర్పంచ్ రామ్మోహన్ మరియు కృష్ణా రెడ్డి , మధు , సురేష్ , భాస్కర్ రెడ్డి , మైనారిటీ నాయకులు నజీర్ , షబ్బీర్ ,ముల్లా బిలాల్ ,గౌస్ , గౌస్ మెహిద్దీన్ , ఇంతియాజ్ , ముబారక్ నాయకులు కార్యకర్తలు పాల్గొనడం జరిగింది

## అవినాష్ రెడ్డి జన్మదిన పేదలకు దుప్పట్లు పంపిణీ

### ఘనంగా అవినాష్ రెడ్డి జన్మదిన వేడుకలు



**పులివెందుల మేజర్‌న్యూస్ :** పులివెందుల పట్టణంలో రాయల్ కాపునాడు రాష్ట్ర అధ్యక్షుడు గంగల వీరాంజనేయులు, రాయల్ కాపునాడు కడప జిల్లా అధ్యక్షుడు ఆకుల రవి కుమార్( ముద్దనూరు) ఆధ్వర్యంలో ,వైయస్ అవినాష్ రెడ్డి జన్మదిన వేడుకలు స్థానిక మారుతి హాల్ రోడ్డు లోని, శ్రీ షిరిడి సాయి ఫర్నిచర్స్ నందు ఘనంగా జరిగాయి, ఈ కార్యక్రమంలో భాగంగా ముందుగా కేక్ కట్ చేసి అవినాష్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతూ వైయస్ మనోహర్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్ ,పులివెందుల పట్టణ వైకాపా కన్వీనర్ హాల్ గంగాధర్ రెడ్డి ల చేతుల మీదుగా పేదలకు దుప్పట్లు పంపిణీ చేయడం జరిగింది , ఈ సందర్భంగా ముఖ్య అతిథులు మాట్లాడుతూ అవినాష్ రెడ్డి ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకుంటూ ప్రజాక్షేత్రంలో ప్రజలకు సేవలు అందించే విధంగా ఆ గణనాథుడు ఆశీర్వదించాలని వేడుకోవడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో నూర్ భాషా సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఓ రసూల్ ,వాల్మీకి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు అంబకపల్లి నారాయణస్వామి, కౌన్సిలర్ కోడి రమణ ,కో ఆప్షన్ దాసరి చంద్రమౌళి , వైసిపి నాయకులు రాజేష్, ఈశ్వరయ్య ,ప్రతాపరెడ్డి, కౌన్సిలర్ పురుషోత్తం, ఫ్లెక్సీ రత్నం ,ఐటిఐ ఆంజనేయులు, ఆలమూరు పెద్ద వీరయ్య, ఇతర వైసీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు

## మోడీ అసమర్థతతో ఆర్థిక సుడిగుండంలో భారత్

### కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పఠాన్ మహమ్మద్ అలీ ఖాన్



**మేజర్‌న్యూస్ :** ప్రధానమంత్రి నరేంద్ర మోడీ అసమర్థ పాలన వల్ల అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ రూ. 5.25 లక్షల కోట్ల అదనపు సుంకాలను విధించారని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పఠాన్ మహమ్మద్ అలీ ఖాన్ ధ్వజమెత్తారు. కడపలోని తన కార్యాలయంలో గురువారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. అమెరికా అధ్యక్షుడు గత కొంతకాలంగా అదనపు సుంకం విధిస్తానని బెదిరిస్తున్నప్పటికీ ప్రధాని నరేంద్ర మోడీ సారధ్యంలోని ఎన్డీఏ ప్రభుత్వం ఎలాంటి చర్యలు చేపట్టలేదని ఆరోపించారు. ఫలితంగా అమెరికా దేశానికి భారతదేశం నుండి ఎగుమతి చేసే వస్తువులపై ఏకంగా 50 శాతం మేర అదనపు సుంకాలను వడ్డించారని ఆవేదన వ్యక్తం చేశారు. పర్యవసానంగా దేశంలోని భారీ పరిశ్రమలపై ఇది ప్రత్యక్ష దుష్ఫలితాలకు కారణమవుతుందన్నారు. వస్త్ర, వజ్ర ,ఔషధ, రొయ్య, పాదరక్షలు, మొబైల్, ఎలక్ట్రానిక్ తదితర రంగాలలో నీ పరిశ్రమలు ఎగుమతి చేసే వస్తువులపై ఇది ప్రత్యక్ష ఫలితం చూపిస్తోందన్నారు. దీంతో భారతదేశం అదనపు సుంకాల సుడిగుండంలో కి జారిపోతోందని ఆందోళన వ్యక్తం చేశారు. ఈనెల 27వ తేదీ నుండి ఈ సుంకాల మోతతో దేశంలో అత్యధిక ధరలు పెరిగే అవకాశం ఉన్నప్పటికీ మోడీ ప్రభుత్వం ఎలాంటి ముందస్తు చర్యలు తీసుకోలేదని వాపోయారు. ఇప్పటికే దేశంలో నిరుద్యోగం, దారిద్ర్యం ,పేదరికం తాండవిస్తోందన్నారు. భారతదేశ ఆర్థిక వ్యవస్థ మృత ఆర్థిక వ్యవస్థగా అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ ఇదివరకే ప్రకటించారని ఆవేదన వ్యక్తం చేశారు. గత 11 ఏళ్ల కాలం నుండి కేవలం మత విద్వేష పరిపాలన కొనసాగించిన బిజెపి ప్రభుత్వం దేశాన్ని ఆర్థికంగా దివాలా తీయించిందని ఆరోపించారు. ట్రంప్ అదనపు సుం కాలపై ముందు నుండి బెదిరిస్తున్నప్పటికీ ప్రధాని నరేంద్ర మోడీ ప్రభుత్వం ఆ దిశగా చర్యలు చేపట్టడంలో విఫలమైందన్నారు.

## బాలికల హాస్టల్ ను సందర్శించిన వైద్యాధికారి డా. శైలజ



**కలసపాడు మేజర్‌న్యూస్ :** కలస పాడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని ప్రభుత్వ బాలికల వసతి గృహాన్ని సందర్శించిన వైద్యాధికారి డా శైలజ హాస్టల్ అన్నీపరిసరాలు సందర్శించి పడుకునే గదులను, వంటగదిని, బాత్ రూమ్ లను, నీటి ట్యాంకులు, త్రాగు నీటినిపరిశీలించి నెలకు రెండు సార్లు వాటర్ ట్యాంక్ బ్లీచింగ్ తో క్లీన్ చేయించాలని పరిసరాలు సుబ్రంగా ఉంచుకోవాలని ఆమె తెలిపారు అలాగే కిటికీలకు అమర్చిన మెష్ లని పరిశీలించి, నీళ్లు నిలబడు ప్రదేశాలను పరిశీలించి అబేట్ వేయించారు. హాస్టల్ వార్డెన్ సుహాసిని తో మాట్లాడుతూ వంటగదిని సుబ్రంగా ఉంచి, తాజా కూరగాయలని వాడాలని వేడిగా ఉన్నపుడే భోజనం వడ్డించాలని తెలిపారు పిల్లలు ప్రతి రోజు రెండు పూటల స్నానం చేసి ఉతికిన బట్టలనే వేసుకోవాలని, దోమ కాటు గురి కాకుండా పూర్తి శరీరం కప్పే డ్రెస్ వేసుకోవాలని తెలిపారు. ఈ కార్య క్రమంలో వార్డెన్ సుహాసిని, సి. హెచ్. ఓ. వెంకట సుబ్బమ్మ, హెల్త్ అసిస్టెంట్ రామ తీర్థం, ఎ ఎన్ ఎం లు లక్ష్మీదేవి, జసింత , ఆశలు పాల్గొన్నారు.

## బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధిగా వంగల శశిభూషణ్ రెడ్డి



**కడప టౌన్ ,మేజర్‌న్యూస్ :** రాష్ట్ర బిజెపి నాయకత్వం బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధిగా వంగల శశిభూషణ్ రెడ్డిని నియమించారని బిజెపి రాష్ట్ర అధ్యక్షులు వీఎన్ మాధవ్ ఒక ప్రకటనలో తెలిపారు. తమకు రాష్ట్ర అధికార ప్రతినిధిగా పదవి ఇచ్చిన రాష్ట్ర నాయకత్వానికి, బిజెపి రాష్ట్ర అధ్యక్షులు పివిఎన్ మాధవ్ కి అలాగే రాష్ట్ర బిజెపి నాయకులు, కేంద్ర బిజెపి నాయకులకు శశి భూషణ్ రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. మూడు సార్లు జిల్లా అధ్యక్షులుగా, కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షునిగా వీరు పనిచేశారు. అలాగే రాష్ట్ర అధికార ప్రతినిధిగా కూడా ఉన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర బిజెపి నాయకత్వానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ పదవి కి తమ వంతు శాయి శక్తుల పనిచేస్తానని , రాష్ట్ర నాయకత్వానికి ఆయన ధన్యవాదాలు తెలిపారు.

# పర్యావరణహితంగా జరుపుకునే ఉత్సవాలకు ఒక మంచి ఆరంభం

**సింహాద్రిపురం మేజర్‌న్యూస్ :** సింహాద్రిపురం గ్రామంలో ఉన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల(కామన్ మ్యాన్ కార్పొరేట్ స్కూల్)ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు కలిసి గురువారం నాడు ఒక ప్రత్యేకమైన కార్యక్రమం చేపట్టారు. గ్రామంలో ఏర్పాటు చేసిన మొత్తం 26 విగ్రహాలను దర్శించారు. ఆ సందర్భంలో వారు గ్రామ ఉత్సవ కమిటీ సభ్యులను కలుసుకుని ఒక ముఖ్యమైన సందేశాన్ని తెలియజేశారు.విద్యార్థులు మరియు ఉపాధ్యాయులు చెప్పడం ఏమనగా ప్లాస్టిక్ ఆఫ్ ప్యారిస్ విగ్రహాలు పర్యావరణానికి హానికరం. వీటిని నీటిలో నిమజ్జనం చేసినప్పుడు, అవి కరుగవు, ఫలితంగా చెరువులు, కాలువలు, కుంటలు కలుషితమవుతాయి. ఇది చేపలు మరియు ఇతర జలజ జీవులకు ప్రమాదం కలిగిస్తుంది.గ్రీన్ హౌస్ గ్యాసెస్ పెరగడం,గ్లోబల్ వార్మింగ్,యాసిడ్ రైన్స్ మరియు అకాలవర్షాలు సంభవించే ప్రమాదం ఉంది.మట్టి విగ్రహాలు లేదా ఎకో-ఫ్రెండ్లీ విగ్రహాలు అయితే సులభంగా కరుగుతాయి. ఇవి నీటిని కాలుష్యం చేయవు. పర్యావరణానికి అనుకూలం. మన సంప్రదాయాలను కూడా కాపాడతాయి.ఈ విషయాన్ని విన్న కమిటీ సభ్యులు ఎంతో సంతోషం వ్యక్తం చేశారు. వారు విద్యార్థులకు, ఉపాధ్యాయులకు ధన్యవాదాలు తెలిపారు. “మేము వచ్చే సంవత్సరం తప్పక మట్టి విగ్రహాలు మాత్రమే ఏర్పాటు చేస్తాం. కానీ దానికి కావాల్సిన ఏర్పాట్లు,



సలహాలు, సూచనలు మీరు మాకు చెబితే, మేము అమలు చేస్తాం” అని హామీ ఇచ్చారు.. ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థులు పర్యావరణ పరిరక్షణలో తమ పాత్ర ఎంత ముఖ్యమో చూపించారు. గ్రామస్తులకు కూడా ఒక స్పష్టమైన అవగాహన కలిగించారు.మొత్తంగా చూస్తే, ఇది విద్యార్థులు, ఉపాధ్యాయులు మరియు గ్రామ కమిటీ కలసిపర్యావరణహితంగా జరుపుకునే ఉత్సవాలకు ఒక మంచి ఆరంభం అని చెప్పవచ్చు.ఈ కార్యక్రమంలో సామాజికవేత్త బాలకృష్ణ రెడ్డి, సైన్స్ ఉపాధ్యాయులు సూర్యచంద్ర రెడ్డి, ఆంగ్ల భాష ఉపాధ్యాయులు పద్మనాభరెడ్డి,హిందీ భాష ఉపాధ్యాయులు జయప్రకాష్ రెడ్డి మరియు విద్యార్థుల తదితరులు పాల్గొన్నారు.

## దేవుని భూమిని కబ్జాదారుల నుంచి కాపాడండి

### తహసీల్దార్‌కీ వినతిపత్రం



**వేంపల్లె మేజర్‌న్యూస్ :** పాపాగ్ని నది ఒడ్డున వెలసిన శ్రీవృషభాచలేశ్వర స్వామి దేవస్థానానికి సంబంధించిన భూమిని కబ్జాదారుల నుంచి కాపాడాలని దేవస్థానం మాజీ సభ్యులు పివి రమణ, గాలి హరిప్రసాద్ డిమాండ్ చేశారు. గురువారం తహసీల్దార్ వై.హరినాథ్ రెడ్డిని కలిసి వినతిపత్రం అందజేశారు. వారు మాట్లాడుతూ దేవుని భూమిని కొంతమంది కూటమి నాయకుల పేర్లు చెప్పుకుని కబ్జాకు పాల్పడడంపై ఫిర్యాదు చేశామన్నారు. దీనిపై సర్వే చేసి హద్దులు ఏర్పాటు చేస్తామని, అక్రమణ కాకుండా పటిష్టమైన చర్యలు తీసుకుంటామని తహసీల్దార్ హామీ ఇచ్చారన్నారు. ఆలయ అర్చకుడు హరిప్రవీణ్, జగన్నాథరెడ్డి, సుధాకర్, దాసిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## గణేష్ మండపంలో అన్నదానం ఏర్పాటు

### దాత దేవర్ల చంద్రశేఖర్ రెడ్డి



**వేంపల్లె మేజర్‌న్యూస్ :** స్థానిక గాంధీరోడ్డు ప్రధాన రహదారిపై ఏర్పాటు చేసిన గణేష్ మండపం దాత దేవర్ల చంద్రశేఖర్ రెడ్డి(దిల్ మాంగే)భక్తులకు అన్నదానం ఏర్పాటు చేశారు. గురువారం విఘ్నేశ్వరునికి ప్రత్యేక పూజలు నిర్వహించి, అనంతరం అన్నదానం నిర్వహించారు. ఈ సందర్భంగా దాత మాట్లాడుతూ అన్ని దానాలో కెల్లా అన్నదానం ఎంతో గొప్పదని, ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక చింతన కలిగి ఉండాలన్నారు. భక్తీ శ్రద్ధలతో వినాయకుడికి పూజలు చేయాలని, అలాగే నిమజ్జన సమయంలో ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కొడతల పాల్ దినేష్, పాండే, దొంతు సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

# నిరాశ్రయులకు దుప్పట్లు పంపిణీ



**పులివెందుల మేజర్‌న్యూస్ :** ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి జన్మదిన ని పురస్కరించుకొని వైఎస్ఆర్సిపి చేనేత జిల్లా ప్రధాన కార్యదర్శి దాసరి ఈశ్వరయ్య ఆధ్వర్యంలో నిరాశ్రయులకు అన్నదానం దుప్పట్లు పంపిణీ కార్యక్రమాన్నినిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మున్సిపల్ వైకాపా ఇన్చార్జ్ వైయస్ మనోహర్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్, పట్టణ అధ్యక్షుడు గంగాధర్ రెడ్డి, మాజీ చైర్మన్ రసూల్, మాజీ వైస్ వైస్ చైర్మన్ సర్వోత్తమ్ రెడ్డి, కౌన్సిలర్ కోడి రమణ లు హాజరై ఈశ్వరయ్య ఏర్పాటుచేసిన కేకును కట్ చేసి వారికి పంపిణీ చేశారు. అనంతరం నిరాశ్రయులకు అన్నం వడ్డించి, దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దాసరి ఈశ్వరయ్య ఎన్నో సేవా కార్యక్రమాలు చేపడుతున్నారని ఇలాంటి మంచి కార్యక్రమాలు మునుముందు కూడా చేపట్టాలని వారన్నారు. ఈ కార్యక్రమంలో వీరారెడ్డి, శ్రీరాములు తదితర వైకాపా నాయకులు పాల్గొన్నారు.

## ఎంపీ వైయస్ అవినాష్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు

### కేక్ కటింగ్ పేదలకు అన్నదానం శుభాకాంక్షలు తెలిపిన - షేక్ ఇస్మాయిల్



**కమలాపురం మేజర్‌న్యూస్ :** ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి జన్మదిన వేడుకలు కమలాపురంలో వైఎస్ఆర్సిపి రాష్ట్ర సంయుక్త కార్యదర్శి షేక్ ఇస్మాయిల్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించబడ్డాయి, ఈ సందర్భంగా ఆయన కేక్ కట్ చేసి, కమలాపురం ప్రజల తరఫున ఎంపీకి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు, అనంతరం స్థానికంగా అన్నదాన కార్యక్రమం నిర్వహించి పేద ప్రజలకు భోజనం పంచిపెట్టారు, ఈ సందర్భంగా షేక్ ఇస్మాయిల్ మాట్లాడుతూ ఎంపీ అవినాష్ రెడ్డి ప్రజల అభివృద్ధికోసం నిరంతరం కృషి చేస్తున్నారు, ఆయన జన్మదినాన్ని ప్రజలతో కలిసి జరపడం నాకు గర్వంగా ఉంది అని తెలిపారు, అలాగే పార్టీ అభిప్రాయాలను గ్రామస్థాయికి తీసుకెళ్లే దిశగా పనిచేస్తామని ఆయన పేర్కొన్నారు, ఈ కార్యక్రమంలో వైయస్సార్సీపి నాయకులు కార్యకర్తలు స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు..

# బ్రౌన్‌కు ప్రాణం పోసిన ‘మైనంపాటి’ చిత్రలేఖనం

### ఆచార్య టి. శ్రీనివాస్

**పెండ్లిమర్రి మేజర్‌న్యూస్ :** యోగి వేమన విశ్వవిద్యాలయ కళాశాల తెలుగు సూర్యుడు సి.పి.బ్రౌన్‌కు తన చిత్రలేఖన నైపుణ్యంతో రూపమిచ్చి ప్రాణంపోసిన మేటి చిత్రకారుడు మైనంపాటి వెంకట సుబ్రహ్మణ్యం అని యోగి వేమన విశ్వవిద్యాలయ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య టి.శ్రీనివాస్ పేర్కొన్నారు. యోగి వేమన విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలోని సి.పి.బ్రౌన్ భాషా పరిశోధన కేంద్రం గురువారం బ్రౌన్%అ%శాస్త్రి సమావేశ మందిరంలో సి.పి.బ్రౌన్ ఊహా చిత్రకారుడు మైనంపాటి వెంకట సుబ్రహ్మణ్యం 103వ జయంతి ని నిర్వహించింది. ఈ కార్యక్రమంలో ముందుగా ఆచార్య టి.శ్రీనివాస్, సి.పి.బ్రౌన్ భాషా పరిశోధన కేంద్రం సంచాలకులు ఆచార్య జి.పార్వతి, సలహామండలి సభ్యులు జానుమద్ది విజయ భాస్కర్, పరిశోధన కేంద్రం సిబ్బంది, పాఠకులు కలసి మైనంపాటి వెంకట సుబ్రహ్మణ్యం చిత్రపటానికి పూలమాల సమర్పించి నివాళులు అర్పించారు. ఆ తర్వాత ఆచార్య టి.శ్రీనివాస్ మాట్లాడుతూ సి.పి.బ్రౌన్ స్మారక గ్రంథాలయం వ్యవస్థాపకులు డా? జానమద్ది హనుమచ్ఛాస్త్రి 1990లో కడప ఆకాశవాణి కేంద్రంలో కలిసి మిత్రులైన మైనంపాటితో బ్రౌన్ స్మారక భవనాన్ని నిర్మించుకుంటున్నాం గానీ ఆ మహానుభావుని చిత్రానికి నోచుకోలేక పోయామన్నారు. సంగీతం, సాహిత్యం, నాట్యం, చిత్రలేఖనం అనే నాలుగు లలితకళల్లో ప్రావీణ్యం కలిగి లలిత కళానిధిగా కొనియాడబడుతున్న మైనంపాటి కుంచెపట్టి, భారతి పత్రికలో లభించిన బ్రౌన్ తండ్రి డేవిడ్ బ్రౌన్ ఛాయాచిత్రం ఆధారంగా సంవత్సరం పాటు శ్రమించి బ్రౌన్ ఊహాచిత్రాన్ని ఆయన సాహిత్యకృషిని వెల్లడిచేస్తూ తాళపత్ర గ్రంథ అధ్యయన నేపథ్యంతో చిత్రించారన్నారు. బ్రౌన్ ఊహాచిత్రాన్ని మైనంపాటి ఒక తపస్విలా దీక్షపూని చిత్రించారని, అందువల్లనే ఆ చిత్రమే నేడు విశ్వవ్యాప్తంగా పరమ ప్రామాణికంగా నిలిచిందన్నారు. సి.పి.బ్రౌన్ భాషా పరిశోధన కేంద్రం సంచాలకులు ఆచార్య జి.పార్వతి మాట్లాడుతూ మైనంపాటి కవులు కూడా తాళ్ళపాక కవుల కోవలోనే సంగీత సాహిత్యసేవ చేసినట్లు, నాట్యశాస్త్రంలో, చిత్రలేఖనంలో నేర్పరులైనట్లు వాళ్ళ రచనల ద్వారా, రచనా అవశేషాల ద్వారా, శాసనాల ద్వారా తెలుస్తున్నదని, వాళ్ళ రచనలకు తగినంత ప్రచారం లేక సాహితీలోకానికి దూరం కావడం




బాధాకరమన్నారు. మైనంపాటి సుబ్రహ్మణ్యం ‘నన్నయభట్టు’, ‘అల్లరిపిల్ల’ (వరూధిని), ‘సుగాలి రాముడు’ (మట్లిరాజు) అనే చారిత్రక నవలలను, ‘విజయశ్రీ’ అనే శివాజీ నాటకాన్ని, ‘తాళిబొట్టు’, ‘పల్లెసీమ’ వంటి నాటికలను, ‘అరణ్యరోదన’మనే గేయాన్ని రచించారన్నారు. సలహామండలి సభ్యులు జానమద్ది విజయభాస్కర్ మాట్లాడుతూ మైనంపాటి కృషి బహుముఖీనమైందని, లలిత కళలన్నింటిలో ఆరితేరిన ఆయన పద్యం, వచనం, గేయం, నాటకం, నాటిక, కథ, వ్యాసం మొదలైన ప్రక్రియల్లో 35కు పైగా రచనలు చేశారని, పేదరికం వల్ల అందులో చాలా పుస్తకాలు అముద్రితంగా ఉండిపోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. సహాయ పరిశోధకులు డా.భూతపురి గోపాలకృష్ణశాస్త్రి మాట్లాడుతూ మైనంపాటి త్రిలింగభారతి, శ్రీకృష్ణార్పణం, శ్రీపాదరేణువు, జాహ్నవీ ప్రసాదం మొదలైన ఖండకావ్యాలను, పుట్టపర్తి నారాయణాచార్యుల శివతాండవ కావ్య ప్రేరణతో శ్రీకృష్ణతాండవం అనే గేయకావ్యాన్ని, మాతాన్నపూర్ణేశ్వరీ శతకం, నిశ్శంక వృషాంక శతకం వంటి శతకాలను రచించారన్నారు. సహాయ పరిశోధకులు డా? చింతకుంట శివారెడ్డి మాట్లాడుతూ మైనంపాటి బాలసాహిత్యం కూడా రచించారని, ‘ఆకులు చెప్పిన అరవై నాలుగు కథలు’, ‘శ్రీమద్రామాయణ కథా మాల’, ‘అక్షర జ్ఞాన దర్పణం’, ‘తెనాలి రామకృష్ణ’ అనే నాలుగు బాలల రచనలను చేశారని, ఇవన్నీ ‘బాలమిత్ర’ అనే బాలల మాసపత్రికలో ధారా వాహికంగా వచ్చాయన్నారు. ఈ కార్యక్రమంలో గ్రంథ పాలకులు జి.హరిభూషణరావు, ఎన్.రమేష్‌రావు, జూనియర్ అసిస్టెంట్లు ఆర్. వెంకట రమణ, ఎం.మౌనిక, సిబ్బంది, పాఠకులు సుబ్బరాయుడు పాల్గొన్నారు.

## పేదల పెన్నిధి ప్రజల అభిమాన నాయకుడు వైఎస్ అవినాష్ రెడి జన్మదిన శుభాకాంక్షలు

### పేదలకు వృద్ధులకు చీరల పంపిణీ



**పులివెందుల మేజర్‌న్యూస్ :** కడప పార్లమెంట్ సభ్యులు శ్రీ వైయస్ అవినాష్ రెడ్డి 42 వ పుట్టినరోజువేడుకలు ఆయన అభిమాని పార్నపల్లి కిషోర్ ఆధ్వ ర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా పులివెందుల భాకరా పురం లోని జగన్ క్యాంపు కార్యాలయం నందు వైఎస్ మనోహార్ రెడ్డి సమ క్షంలో ముందుగా గా వైఎస్సార్సీపీ నాయకులు అభిమానుల సమక్షంలో భారీ కేక్ కట్ చేసి ఎంపీ కి పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలియ జేశారు. అనంతరం పార్లపల్లి కిషోర్ సొంత నిధులతో ఏర్పాటు చేసిన పేద మహిళలకు వృద్ధులకు చీరల పంపిణీ చేపట్టారు , ఈ సందర్భంగా అభి మానులు ప్రజలు పేదలపెన్నిధి మంచి మనసున్న నాయకుడు అవినాష్ రెడ్డి ఆయుఃఆరోగ్యాలతో సంతోషంగా ప్రజా సేవలో ముందుకు సాగాలని ఆకా ంక్షించారు.ఈ కార్యక్రమం లో మునిసిపల్ ఛైర్మెన్ వరప్రసాద్ పులివెందుల పట్టణ వైకాపా కన్వీనర్ హాల్ గంగాధర్ రెడ్డి, కౌన్సిలర్ కోడి రమణ, కౌన్సిలర్ లక్ష్మీనరసన్న, లక్ష్మీ భార్గవి, రవి, కొల్ల భాస్కర్, వైసిపి నాయకులు కార్యకర్తలు అభిమానులు శ్రేయోభిలాషులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# వేములలో ఘనంగా ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి 41వ జన్మదిన వేడుకలు

**వేముల మేజర్‌న్యూస్ :** వేముల మండలం లోని స్థానిక వేముల లో కడప పులివెందుల ప్రధాన రహదారి పక్కన ఉన్నటువంటి గోపాల్ షాప్ వద్ద బుధవారం ఉదయం బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి కడప పార్లమెంట్ సభ్యులు వైఎస్ అవినాష్ రెడ్డి 41 వ జన్మదిన వేడుకలు వేముల మండల వైఎస్ఆర్సీపీ కన్వీనర్ నాగెళ్ళ సాంబశివరెడ్డి ఆద్వర్యం లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం కు వేముల మండల వైఎస్ఆర్సీపీ కన్వీనర్ నాగెళ్ళ సాంబశివరెడ్డి,వేముల జడ్పీటీసీ కోకటం వెంకట బయపు రెడ్డి,వేముల మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు చల్లా గంగాదేవి వెంకట నారాయణ, మాజీ పీసీబీ సభ్యులు మరక శివకృష్ణరెడ్డి హాజరయ్యారు. ముందుగా ఏర్పాటు చేసినటువంటి బారి కేకును వేముల మండల వైఎస్ఆర్సీపీ కన్వీనర్ నాగెళ్ళ సాంబశివరెడ్డి,వేముల జడ్పీటీసీ కోకటం వెంకట బయపురెడ్డి,వేముల మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు చల్లా గంగాదేవి వెంకటనారాయణ,మాజీ పీసీబీ సభ్యులు మరక శివకృష్ణరెడ్డి లు నాయకులు కార్యకర్తలు ప్రజా ప్రతినిధుల తో కలిసి కట్ చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ కడప పార్లమెంట్ సభ్యులు వైఎస్ అవినాష్ రెడ్డి అజాత శత్రువు అని,నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండే నాయకుడు అని అన్నారు. నిండు నూరెండ్లు ఆయురారోగ్యాలతో జీవించాలని వారు కోరారు.రాబోయే కాలంలో మరిన్ని ఉన్నత పదవులు చేపట్టాలి అని వారు ఆకాంక్షించారు. మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఆదేశాలతో ఎంపీ అవినాష్ రెడ్డి ఆధ్వర్యం లో పులివెందుల ప్రాంతం ఎంతగానో



అభివృద్ధి చెందింది అని అన్నారు. అనంతరం వారు కేకు ను స్వీట్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం లో వారి తో పాటు మాజీ సొసైటీ అధ్యక్షుడు పెరం గంగిరెడ్డి, వైస్ ఎంపీపీ మల్ రెడ్డి,ఎంపీటీసీ రామచంద్ర రెడ్డి,వెంకట రమి రెడ్డి,శివ శంకర్ రెడ్డి,భాస్కర్ రెడ్డి,రామ సుబ్బారెడ్డి,బస్ సుబ్బారెడ్డి,శ్రీధర్, కో ఆప్షన్ సభ్యులు మండి మా పీరా, ముస్కిన్,కడప జిల్లా వైఎస్ఆర్ సీపీ యువజన విభాగం కార్యనిర్వహక సభ్యులు చల్లా సునీల్ కుమార్, పులివెందుల నియోజక వర్గం వికలాంగుల అధ్యక్షులు భాస్కర్, ఈసి మహేశ్వర్ రెడ్డి,వంశీధర్ రెడ్డి,సురేష్ రెడ్డి, నాగప్ప, సహదేవ, మున్నీర్, లక్ష్మయ్య ఇమామ్ భాష,చంద్ర రెడ్డి, సోహైల్, నబీ రసూల్, నాయకులు కార్యకర్తలు అభిమానులు ప్రజా ప్రతినిధులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# రూ.1.62 వేలు పలికిన వినాయకుడి లడ్డు



**ఎర్రగుంట్ల మేజర్‌న్యూస్ :** ఎర్రగుంట్ల మండల పరిధిలోని కలమల్ల గ్రామం పరిధిలో ఆర్టిపిపి ప్రధాన మెయిన్ గేటు వద్ద వినాయకుడి విగ్రహం నిర్వహించిన లడ్డు వేలం పాటలో 1,62,000 రూపాయలకు బైరెడ్డి రెడ్డమ్మ మనవడు బైరెడ్డి నారాయణరెడ్డి దక్కించుకున్నారని కమిటీ నిర్వాహకులు తెలియజేశారు. ఆర్ టి పి పి మెయిన్ గేట్ కృష్ణానగర్ లో శ్రీ వరసిద్ధి వినాయక ఉత్సవ యూత్ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించబడిన వినాయక చవితి వేడుకలలో స్వామివారి లడ్డూను వేలంపాట నిర్వహించారు. ఇందు లో ఒక లక్ష అరవై రెండు వేల రూపాయలతో దక్కించుకున్న బైరెడ్డి రెడ్డమ్మ మనవడు బైరెడ్డి నారాయణ రెడ్డి దక్కించుకున్నారని ఈ సందర్భంగా వారిని పూలమాలలతో శాలువాతో ఘనంగా సత్కరించారు అనంతరం మంగళ వాయిద్యాలతో లడ్డును ఊరేగింపుగా వారి ఇంటికి తీసుకెళ్లారు.

# ఘనంగా ఎంపీ అవినాష్ రెడ్డి జన్మదిన వేడుకలు



**బ్రహ్మంగారిమఠం మేజర్‌న్యూస్ :** ఘనంగా వైఎస్ఆర్సిపి రాష్ట్ర నాయకులు ఎంపీ వైయస్ అవినాష్ రెడ్డి జన్మదిన వేడుకలను స్థానిక వేమారెడ్డి అన్నదాన సత్రం నందు వైఎస్ఆర్సిపి మండల యువ నాయకులు భూమి రెడ్డి బాలకృష్ణ రెడ్డి ఆధ్వర్యంలో వైయస్ఆర్సీపీ మండల నాయకులు, అభి మానులు మధ్య ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి ఒకరికి తినిపించుకొని జై అవినాష్ రెడ్డి అన్న అంటూ హ్యాపీ బర్త్డే అవినాష్ రెడ్డి అన్న అంటూ నినాదాలు చేశారు. బాణా సంచాలు పేల్చారు. ఈ కార్య క్రమంలో మండల వైఎస్సార్ సీపీ నాయకులు ఎంపీటీసీ మనోహరాచారి, బద్దెల శ్యామ్ సుందర్ రెడ్డి , యత్తపు సుదర్శన్ రెడ్డి, పసుపులేటి వెంకటేష్ , సుబ్బరాజా, గురుమూర్తి,సోమయ్య, సుబ్బారెడ్డి, శ్రీనివాసులు రెడ్డి,

# వైయస్ అవినాష్ రెడ్డి జన్మదిన గణనాధునికి సాయిబాబాకు ప్రత్యేక పూజలు

### సేవా తత్పరునికి సకల దేవతలు ఆశీర్వదించాలి
### ప్రత్యేక పూజలు నిర్వహించిన వైయస్ మనోహర్ రెడ్డి



**పులివెందుల మేజర్‌న్యూస్ :** పులివెందుల పట్టణ పరిధిలోని పార్నపల్లి రోడ్డు సమీపాన మొట్టమొదటిగా కొలువైయున్న శ్రీ షిరిడి సాయిబాబా ఆలయంలో వైయస్ అవినాష్ రెడ్డి జన్మదిన ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈ కార్యక్రమంలో భాగంగా ముందుగా గణనాథునికి అనంతరం షిరిడి సాయిబాబా కు వైయస్ మనోహర్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్ పులివెందుల పట్టణ వైకాపా కన్వీనర్ గంగాధర్ రెడ్డి, ఆలయ చైర్మన్ శ్రీరామ సుబ్బయ్యల ఆధ్వర్యంలో విశేష పూజలు ఆలయ ప్రధాన అర్చకులు మురళి చేతుల మీదుగా విశేష పూజలు నిర్వహించి ఆశీర్వచనాలు అందించారు . ఈ సందర్భంగా వైఎస్ మనోహర్ రెడ్డి మాట్లాడుతూ సేవ తత్పరుడు ప్రజా శ్రేయస్సు కోసం అనునిత్యం పోరాడే వ్యక్తి వైయస్ అవినాష్ రెడ్డి ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకుంటూ ప్రజాక్షేత్రంలో ప్రజలకు సేవలు అందించే విధంగా ఈ వినాయక చవితి పండుగ నాడు ఆ గణనాథుడు శిరిడి సాయినాథుడు ఆశీర్వదించాలని కోరుకోవడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు మున్సిపల్ కోఆప్షన్ చంద్రమౌళి, రమేష్, ఐటిఐ ఆంజనేయులు, తదితరులు పాల్గొన్నారు.

# పులివెందులలో ఘనంగా వన్నూరమ్మ వర్ధంతి



**పులివెందుల - వేముల మేజర్‌న్యూస్ :** పులివెందుల లోని స్థానిక మైత్రి లే అవుట్ నందు బుధవారం సాయంకాలం ఆంధ్ర ప్రదేశ్ పత్రా ప్రగతి మరియు సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు పెద్దపోతుల హనుమంత రాయుడు నివాసం వద్ద పాలగతే వీర వనిత వన్నూరమ్మ వర్ధంతి సందర్బంగా వన్నూరమ్మ చిత్రపటానికి ఆంధ్ర ప్రదేశ్ పత్రా ప్రగతి మరియు సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు పెద్దపోతుల హనుమంత రాయుడు,గౌరవ అద్యక్షులు పెద్దపోతుల చిన్న ఆంజనేయులు,రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ చల్లా సునీల్ కుమార్ ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ పాలగతే వీర వనిత వన్నూరమ్మ స్వాతంత్ర సమరయోధురాలు అని ఆమె నాటి బ్రిటిష్ ప్రభుత్వం పై తీరుగుబావుట ఎగురవేసింది అని తెలిపారు. అంతే కాకుండా బ్రిటిష్ వారితో పోరాడి స్వాతంత్రం కోసం ఆమె ప్రాణాలను విడిచింది అని తెలిపారు. ఆమె పత్రా కులస్తురాలు అని ఆమె తెగువ పోరాటం మరువ లేము అని అన్నారు. వీర వనిత వన్నూరమ్మ వర్ధంతి సందర్బంగా వారు ఘనముగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమం లో పత్రా కులస్తులు అల్లూరయ్య, చలామా నాయుడు,రామాంజనేయులు, పత్రా కులస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

# నావి కోస్ట్ గార్డ్ ఉద్యోగికి ఘనసత్కారం

**కలసపాడు మేజర్‌న్యూస్ :** మన తెలుగు తేజం ఆర్మీ నావికాదళంలో కోస్ట్ గార్డెన్ గా పనిచేస్తూ. ఆగస్టు 15 రాష్ట్రపతి ద్రౌపతి మురన్. గారి ద్వారా సిజిసి అవార్డు పొందిన పాలకొలను రమణారెడ్డి కి వారి స్వగ్రామం కొండపేటలో కలిసి వారికి వారి తల్లిదండ్రు లు పాలకొలను నారాయణరెడ్డి వీరమ్మ.. రమణారెడ్డి కి ఘనంగా సన్మానించిన వైసిపి సీనియర్ నాయకులు మాజీ ప్రభుత్వ సలహాదారు పోతిరెడ్డి నాగార్జున రెడ్డి .. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నావికా దళములు పనిచేస్తూ భారతదేశానికి చెందిన ఏడు మంది జాలర్లు ను పాకిస్తాన్ సైన్యం పట్టుకొని తీసుకొని పోతుంటే రమణారెడ్డి ప్రాణాలకు తెగించి భారత జాలర్లును వారి చెర నుండి విముక్తి చేసినందుకు రాష్ట్రపతి ద్రౌపది మురన్. గారు అవార్డు ప్రకటించడం మన తెలుగు వానిగా వైయస్సార్ కడప జిల్లా కలసపాడు మండలం కొండపేట గ్రామంలో జన్మించడం మన ప్రాంత ప్రజలందరికీ గర్వకారణమని ఆయన అన్నారు కావున దేశం కోసం తన ప్రాణాలను తెగించి జాలర్లు ను కాపాడిన. పాలకొలను రమణారెడ్డిని రాష్ట్ర ప్రభుత్వం గుర్తించి వారి కుటుంబానికి కుటుంబానికి అన్ని విధాల సహాయం చేయాలని పార్టీలకతీతంగా కుల మతాలతో అందరూ గుర్తించాలని సామాన్య బీద రైతు కుటుంబాల్లో జన్మించి . దేశానికి పేరు ప్రతిష్టలు తెచ్చిన మన తెలుగు తేజాన్ని గుర్తింపు తేవాలని పార్టీలకతీతంగా అందరూ రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాల ద్వారా వారి కుటుంబానికి ఆర్థిక సహాయం అదేవిధంగా కృషి



చేయాలని. అదే రమణారెడ్డికి ప్రమాదవశాత్తు ఏదైనా జరిగి ఉంటే అందరూ వచ్చి ఘనంగా వీడ్కోలు పలికే వారిని కానీ వారి తల్లిదండ్రు ల అదృశ్యం కొద్ది బ్రతికి బయటపడ్డారని. అదే ఉత్తరాది రాష్ట్రాల్లో పుట్టి ఇటువంటి సంఘటన జరిగి ఉంటే రాష్ట్ర ప్రభుత్వం .కేంద్ర ప్రభుత్వం .కోట్ల రూపాయలు ఇచ్చి ఘనంగా సన్మానించే వారిని. మన ఆంధ్రప్రదేశ్లో వైఎస్ఆర్ కడప జిల్లా మారుమూల ప్రాంతంలో జన్మించినందువల్ల తగిన గుర్తింపు ఆదరణ లేదని నాగార్జున రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీలకతీతంగా నాయకులు యువకులు ఆ ప్రాంతానికి చెందిన వివిధ ప్రాంతాల్లోప్రభుత్వ ఉద్యోగాలు చేస్తున్న ఉపాధ్యాయులు ఇతర డిపార్ట్మెంట్లో పనిచేస్తున్న వారు మరియు బంధువులు కూడా ఘనంగా సన్మానించడం జరిగింది.

# సర్దార్ ఖాజా మొయినుద్దిన్‌కు డాక్టరేట్



పెండ్లిమర్రి, మేజర్ న్యూస్ : యోగి వేమన విశ్వవిద్యాలయ కళాశాల ఉర్దూ శాఖ అకాడమిక్ కన్సల్టెంట్ సర్దార్ ఖాజా మొయి నుద్దిన్ కు తమిళనాడు రాష్ట్రం వేల్లూరు తిరు వల్లువర్ విశ్వవిద్యాలయం ఉర్దూ విభాగంలో డాక్టరేట్ ప్రకటించింది. ఈయన డాక్టర్ మహ్మద్ యాసిర్ మార్గదర్శకంలో " తీహకిక్ ఓ తన్కీద్ కా ఇర్తేకా:శోభ - ఇ-ఉర్దూ శ్రీ వేంకటేశ్వర విశ్వ విద్యాలయం కా కిర్దార్ " అనే అంశంపై చేసిన పరిశోధన కు డాక్టరేట్ అందజేశారు. సర్దార్ ఖాజా మొయినుద్దిన్ రాసిన 315 పరిశోధన పత్రాలు వివిధ జాతీయ జర్నల్స్ లో ప్రచురితమయ్యాయి. డాక్టరేట్ అందుకున్న సందర్భంగా ఈయనకు వై.వి.యూ.. అధ్యాపకులు ,ఉర్దూశాఖ విభాగాధిపతి,సహ అధ్యాపకులు అభినందించారు

## కడప ఎం.పి. వైఎస్ అవినాష్ రెడ్డి, మైదుకూరు నియోజకవర్గ సమన్వయకర్త శెట్టిపల్లె నాగిరెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన కార్యకర్తలు



**దువ్వూరు, మేజర్‌న్యూస్ :** కడప పార్లమెంటు సభ్యులు వైయస్ అవినాష్ రెడ్డి , మైదుకూరు నియోజకవర్గ వైకాపా సమన్వయకర్త శెట్టి పల్లె నాగిరెడ్డి ల జన్మదిన వేడుకలను వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. బుధవారం దువ్వూరు టౌన్ సి.వి.వి కళ్యాణ మండపంలో జన్మదిన వేడుకలను దువ్వూరు మండల యూత్ లీడర్ ముడుమాల శివశంకర్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా బాణసంచాలు పేల్చి అనంతరం కేక్ కటింగ్ కార్యక్రమం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మూడిండ్ల పల్లె సర్పంచ్ మంచాల రాజగోపాల్ రెడ్డి, నీలాపురం సర్పంచ్ పల్లె రామయ్య, మైదుకూరు నియోజకవర్గ యువజన విభాగం అధ్యక్షులు యేమిరెడ్డి చంద్రఓబుల్ రెడ్డి, దాదన పద్మనాభ రెడ్డి, కోట మోహన్ రెడ్డి మలిరెడ్డి భాస్కర్ రెడ్డి, అమ్మిరెడ్డి వెంకట నాగిరెడ్డి, కోట మహేష్ రెడ్డి, కల్లూరు రమణారెడ్డి, దుర్గం శివ నాగేంద్ర, సోషల్ మీడియా కన్వీనర్ సన్నపల్లె దస్తగిరి, పంజగల సూరి, వైఎస్ఆర్సిపి కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.

## ఘనంగా వినాయక చవితి పర్వదినం

### అలరించిన శివాలయం గణేశుడు



**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్:** జై... బోలో గణేష్ మహరాజ్‌కు... నామ స్మరణతో బుధవారం ప్రొద్దుటూరు పట్టణం భక్తి పారవశ్యంతో మునిగి తేలింది. వినాయక చవితి పర్వదినాన్ని పట్టణంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణంలోని అన్ని ప్రాంతాల్లో విగ్రహాలు కూడా ఏర్పాటు చేసి స్వామి వారిని పూలమాలలు, కరెన్సీ మాలలతో అలంకరించి పెద్ద ఎత్తున పూజా కార్యక్రమాలు నిర్వహించారు. గణేశునికి కుడుములు, ఉండ్రాళ్ళు, ఏలకాయలు సమర్పించారు. పాల్గొన్న భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. కాగా పట్టణం లోని మిట్టమడి 8వ వీధిలో శ్రీ వరసిద్ధివినాయక ఉత్సవ కమిటీ యువ తరంగం వారు ఎకో ఫ్రెండ్లీ మట్టి గణపతి విగ్రహాన్ని ఏర్పాటు చేసి ఆదర్శంగా నిలిచారు. స్థానిక శ్రీరాములపేటలో చాక్లెట్లతో వినాయక విగ్రహం ఏర్పాటు చేశారు. కాగా స్థానిక అగస్త్యేశ్వరాలయంలో గణపతి మహోత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఆపరేషన్ సింధూర్ విజయ గణపతి ప్రాణ ప్రతిష్ఠ, మధ్యాహ్నం చిత్రలేఖనం పోటీలు, రాత్రి దైవ భక్తి గీతాల పోటీలు, 28వ తేదీ మధ్యాహ్నం క్విజ్ పోటీలు, శ్రీమన్నారాయణ కోలాట భక్తబృందం వారిచే కోలాటం నిర్వహించారు.

# జీతాలు ఇవ్వకపోతే పూట గడిచేదెలా?

### పంచాయతీ కార్మికుల ఆవేదన. పెండింగ్ లో ఉన్న పంచాయతీ కార్మికుల వేతనాలు వెంటనే ఇవ్వాలి ఏఐటీయూసీ డిమాండ్

**పోరుమామిళ్ల మేజర్‌న్యూస్ :** పోరుమామిళ్ల పంచాయతీలో పెండింగ్లో ఉన్న కార్మికులకు జీతాలు ఇవ్వడంలో కాలయాపన చేయడం సరైన పద్ధతి కాదని కడప జిల్లా ఏఐటీయూసీ కార్యదర్శి పిడుగు మస్తాన్, సిపిఐ మండల కార్యదర్శి రవికుమార్ లు పంచాయతీ కార్మికుల వారి బృందంతో నిరసన ధర్నా చేసి, అనంతరం సర్పంచ్ యనమల సుధాకర్, ఈవో ఓబులేసు కు వినతి పత్రం అందజేశారు.నెలల తరబడి జీతాలు ఇవ్వకపోతే మాకు పూట గడవడం కష్టతరంగా మారిందని పంచాయతీ కార్మికులు ఆవేదన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా సిపిఐ ఏఐటియుసి నాయకులు మాట్లాడుతూ పంచాయతీ కార్మికులకు కాలువల పూడిక తీయాలి, రోడ్డుపై చెత్తను శుభ్రం చేయాలి, విద్యుత్ లైట్ వెలగడం లేదు తదితర అన్ని పనులు చేయమని చెప్పడంలో ఉన్న శ్రద్ధ జీతాలు ఇవ్వడంలో మాత్రం ఈరోజు ఇస్తాం, రేపు ఇస్తామని కాలయాపన చేయడం సరైన పద్ధతి కాదని వారన్నారు. కార్మికుల న్యాయమైన కోరికలను తీర్చడంలో పంచాయతి అధికారులు పూర్తిగా విఫలమయ్యారని వారన్నారు. పంచాయతీ కార్మికులకు నాలుగు నెలలు, స్వచ్ఛభారత్ కార్మికులకు 11 నెలలు, వాటర్ సిబ్బందికి 11 నెలలు పెండింగ్లో ఉన్న జీతాలు వెంటనే ఇవ్వాలని, లేనిపక్షంలో రిలే దీక్షలు చేపట్టి కార్మికులకు పూర్తిగా వేతనాలు ఇచ్చేవరకు




విధులు బహిష్కరించి నిరసనలు తెలియజేస్తామని అన్నారు. ఈవో మరియు సర్పంచ్ చెప్పిన విధంగా 20 రోజులు లోపల పూర్తి వేతనాలు ఇవ్వాలని వారన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఐ మండల సహాయ కార్యదర్శి కేశవ, ఏఐటీయూసీ మండల అధ్యక్ష కార్యదర్శులు సఫా, పిరయ్య లు,పంచాయతీ కార్మికుల మండల కార్యదర్శి నాగేష్, అధ్యక్షులు ఆంథోని, బాలయ్య, ఓబులమ్మ తదితర కార్మికులు పాల్గొన్నారు

## శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి గుడి వద్ద ఘనంగా వినాయక ఉత్సవాలు



**బ్రహ్మంగారిమఠం, మేజర్‌న్యూస్:** జగద్గురు శ్రీమద్విరాట్ పోతులూరి శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి గుడి వద్ద వెలిసి ఉన్న శ్రీ అభయ విఘ్నేశ్వర స్వామి మండపం వద్ద వినాయక చవితి ఉత్సవాలు భక్తుల సమక్షంలో గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. గురువారం ప్రత్యేక పూజలు, ఏక దశ హారతులు, మృత్యుంజయ, రుద్ర, లక్ష్మీ గణపతి,హెూమముల ఘనంగా నిర్వహించారు.ఈ హెూమంలో టిడిపి ఉపాధ్యక్షుడు నరసింహగౌడ్ దంపతులు, రత్నమాచారి దంపతులు, పసుపులేటి వెంకటసుబ్బయ్య దంపతులు, సంజీవ్ గౌడ్ దంపతులు, పాల్గొన్నారు.రాత్రికి భారత్ సైంటిఫిక్ మరియు ఐమాక్స్ సైన్స్ హౌస్ అధినేత మఠం బాలు ఆధ్వర్యంలో శ్రీ కరి నృత్య కళా పీఠం కడప వారిచే భరతనాట్యం, కూచిపూడి నృత్య ప్రదర్శన నిర్వహించారు.

## ఎంపికైన అభ్యర్థులు వైద్య పరీక్షలకు హాజరు కావాలి

### ఎస్పీ ఇ.జి. అశోక్ కుమార్

**కడప క్రైమ్ మేజర్ న్యూస్ :** కానిస్టేబుల్ ఉద్యోగాలకు ఎంపికైన అభ్యర్థులు వైద్య పరీక్షల నిమిత్తం ఆగస్టు 30 , సెప్టెంబర్ 1 , 2 తేదీల్లో జిల్లా పోలీస్ కార్యాలయంలో ఉదయం 9 గంటలకు హాజరు కావాలని జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ పేర్కొన్నారు. ఈ నెల 30 న రిజిస్టర్ నెంబర్ 4001160 నుండి 4155879 వరకూ 100 మంది సివిల్ అభ్యర్థులు, సెప్టెంబర్ 1 న 4156636 నుండి 4299199 సివిల్ 100 మంది అభ్యర్థులు, 2 న 4299250 నుండి 4504602 మరియు ఎ.పి.ఎస్పీ 4002777 నుండి 4468576 వరకు 146 మంది అభ్యర్థులు హాజరు కావాలని సూచించారు.

## ఘనంగా వికలాంగుల హక్కుల పోరాట సమితి ఆవిర్భావ వేడుకలు



**కడప టౌన్, మేజర్‌న్యూస్ :** నగరంలోని మహావీర్ సర్కిల్ నందు వికలాంగుల హక్కుల పోరాట సమితి 19 వ ఆవిర్భావ దినోత్సవాన్ని గురువారం ఘనంగా నిర్వహించారు. వికలాంగుల హక్కుల పోరాట సమితి రాష్ట్ర కమిటీ, జిల్లా కమిటీ ఆధ్వర్యంలో పద్మశ్రీ మహా జననేత మందకృష్ణ మాదిగ ఆదేశానుసారం స్థానిక మహావీర్ సర్కిల్ నందు బాబు జగజ్జివన్ రావుకు పూల దండ వేసి నివాళులర్పించారు. తదనంతరం వికలాంగుల హక్కుల పోరాట సమితి జెండాను ఆవిష్కరించి కేక్ కట్ చేసుకొని పండగ వాతావరణం లాగా వికలాంగులమంతా ఐక్యతగా జరుపుకోవడం జరిగింది.ఈ కార్యక్రమమును ఉద్దేశించి వికలాంగుల హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షుడు అన్నం చిన్న సుబ్బయ్య యాదవ్ మాట్లాడుతూ ఎక్కడ లేనటువంటి విధంగా ఆంధ్రప్రదేశ్ లో వికలాంగులకు రూ.6000.లు రూ.10000 లు,రూ.15000 పించను తీసుకున్నట్టు తీసుకుంటున్నారంటే అది మహా నేత మందకృష్ణ మాదిగ పుణ్యమేనని తెలిపారు.కృష్ణమాదిగ ఏ పిలుపునిచ్చిన శిరసా వహించి కడప జిల్లా నుంచి రేపు జరగబోయే హైదరాబాద్ కార్యక్రమానికి వేలాదిమందిగా వికలాంగులను చైతన్యపరిచి ఆ కార్యక్రమానికి మా వంతు సహాయ సహకారాలు అందిస్తామని చెప్పారు. అదేవిధంగా కడప జిల్లాలోని వికలాంగులకు నిజమైనటువంటి వారికి పింఛను తీసేయడం జరిగింది. రాష్ట్ర కూటమి ప్రభుత్వం గమనించి నిజమైన వికలాంగులు గుర్తించి యధావిధిగా పెంచిన అమలు చేయాలని కోరారు. అదేవిధంగా నకిలీ వికలాంగుల సర్టిఫికెట్లు పెట్టుకున్న వారిపైన చట్ట పరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.మా వంతు కూడా రాష్ట్ర ప్రభుత్వానికి సహాయ సహకారాలు అందిస్తామని చెప్పారు.ఈ కార్యక్రమంలో మహాజన సోషలిస్ట్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి కే. మాతయ్య బాబు మాదిగ, వికలాంగులు హక్కుల పోరాట సమితి రాష్ట్ర కార్యదర్శి ఎస్ బి సుబ్బారావు, జిల్లా అధ్యక్షుడు డి మాతయ్య, జిల్లా మహిళా అధ్యక్షురాలు ఎన్ లలితమ్మ, నగర అధ్యక్షుడు బి ప్రసాద్, చల్లో మహేంద్ర, వెంకటరామిరెడ్డి,ప్రేమలత, కమలాపురం ఇన్చార్జి సుబ్బరాయుడు, అరిపుల్ల భాష ,వెంకటయ్య, పుల్లయ్య, దమనపల్లె బుజ్జి పాల్గొన్నారు.

## మాదక ద్రవ్యాల దుర్వినియోగంపై అవగాహన కార్యక్రమం

**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్:** నషా ముక్త్ భారత్ అభియాన్‌లో (మాదకద్రవ్యాలు లేని భారతదేశం ఉద్యమంలో) భాగంగా గురువారం మండలంలోని గోపవరం గ్రామంలో వున్న శ్రీ వెంకటేశ్వర పశువైద్య కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో మాదక ద్రవ్యాల దుర్వినియోగంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అసోసియేట్ డీన్ డాక్టర్ శ్రీనివాస ప్రసాద్ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ మాదక ద్రవ్యాలు యువత శారీరక-మానసిక ఆరోగ్యం, కుటుంబ సౌఖ్యం, దేశ భవిష్యత్తును నాశనం చేస్తాయని పేర్కొన్నారు. విద్యార్థులు సమాజంలో అవగాహన రాయబారులుగా నిలవాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో విద్యార్థులు ఆంటి డ్రగ్ ప్రతిజ్ఞ చేశారు. ఎన్ఎస్ఎస్ కార్యక్రమ అధికారి డాక్టర్ డి.ఇందిరా



మాదక ద్రవ్యాల దుష్పరిణామాలపై విద్యార్థులకు సందేశం ఇచ్చారు. అధ్యాపకులు డాక్టర్ గాయత్రి, డాక్టర్ జీవన పాల్గొన్నారు.

## వైవియులో నృత్య, సంగీత కోర్సులలో ప్రవేశాలు

**పెండ్లిమర్రి, మేజర్‌న్యూస్:** యోగి వేమన విశ్వ విద్యాలయం లోని లలిత కళల శాఖ ఆధ్వర్యంలో కూచిపూడి, కర్నాటక సంగీతం, కీబోర్డు, సర్టిఫికెట్ కోర్సుల్లో ప్రవేశాలను ఈ నెల 28 వ తేదీ నుంచి ప్రారంభించినట్లు డైరక్టరేట్ ఆఫ్ అడ్మిషన్స్ డా.టి. లక్ష్మీప్రసాద్ తెలిపారు. ప్రవేశాల ప్రక్రియ సెప్టెంబర్ 12వ తేదీ వరకు కొనసాగుతుందన్నారు. పదేళ్ళ వయసు నిండిన వారి నుంచి తర్వాత ఏ వయసు వారైనా ఈ కోర్సుల్లో చేరవచ్చని చెప్పారు. వివరాలకు www. edu.inను సంప్రదించాలని సూచించారు. అలానే 90 32595101 నెంబరుకు ఫోన్ చెయ్యవచ్చన్నారు. సంగీతము,శాస్త్రీయ, కూచిపూడి నృత్యం, కీబోర్డ్ పట్ల ఆసక్తి కలిగిన విద్యార్థులు ఉద్యోగులు, కళాకారులు ప్రవేశాలు పొందవచ్చని, తరగతులు సాయంత్రం సమయంలో ఉంటాయన్నారు.

# ఉద్యోగ, ఉపాధి అవకాశాలు తెలుగు మీడియం తోనే

## చిత్రకారుడు బొమ్మిశెట్టి రమేష్



**మైదుకూరు మేజర్‌న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని తెలుగు మీడియంలో చదివిన విద్యార్థులకు మాత్రమే ఉద్యోగ, ఉపాధి అవకాశాలు తెలుగు మీడియం తోనే లభిస్తాయని రచయిత, చిత్రకారుడు బొమ్మిశెట్టి రమేష్ అన్నారు. న్యాయ తీర్పులలోను, ప్రభుత్వ కార్యాలయాల జీవోలను తెలుగులో మాత్రమే ఇవ్వాలని. గిడుగు వెంకట రామమూర్తి తెలుగు భాషను గ్రాంథిక భాష నుంచి వాడుక భాషలోకి మార్చడంలో కీలక పాత్ర వహించారన్నారు. ఆగస్టు 29న గిడుగు జయంతిని స్మరించు కుంటూ తెలుగు భాషా దినోత్సవాన్ని జరుపుకుంటున్నామన్నారు. తెలుగు సంస్కృతి, భాషాభివృద్ధికి, పరిరక్షణకు నిరంతరం కృషి చేయాలని స్ఫూర్తినిచ్చే రోజే తెలుగు భాషా దినోత్సవమన్నారు.

# క్వాంటం టెక్నాలజీతో సమస్యలను సాధించవచ్చు

## ట్రిపుల్ ఐటీ డైరెక్టర్ కుమారస్వామి గుప్తా




**వేంపల్లె, మేజర్‌న్యూస్:** ప్రస్తుతం ఉన్న టెక్నాలజీతో సాధ్యం కానీ సమస్యలను క్వాంటం టెక్నాలజీ ద్వారా స్పష్టత, ఉన్నతమైన, సత్వరమే సాధించవచ్చని ఆర్కేవ్యాలీ ట్రిపుల్ ఐటీ డైరెక్టర్ కుమారస్వామి గుప్తా అన్నారు. గురువారం అమరావతి క్వాంటం వ్యాలీ -2025 హ్యాకథాన్ లో భాగంగా ఇంటర్నల్ హ్యాకథాన్ కు విశేష స్పందన లభించింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 156 క్యూయు బైట్ లతో ఐబిఎం సంస్థ వారు క్వాంటం కంప్యూటర్ ఏర్పాటు చేయడానికి కృషి చేస్తున్నారన్నారు. ట్రిపుల్ ఐటీ విద్యార్థులు సమాజానికి అవసరమైన వివిధ సమస్యల పరిష్కార మార్గాలను క్వాంటం కంప్యూటర్ ద్వారా వివిధ రంగాలకు చేరవ కావాలన్నారు. ఈ కార్యక్రమంలో ట్రిపుల్ ఐటీ పరిపాలన అధికారి రవికుమార్, అకాడమిక్ డీన్ రమేష్ కైలాస్, కొండారెడ్డి, రత్నకుమారి, వెంకటేష్, అరుణ్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# మా పొలాలకు నీరు ఇచ్చి ఆదుకోవాలని తాసిల్దార్‌కు వినతి పత్రం



**కలసపాడు, మేజర్‌న్యూస్ :** కలసపాడు మండలంలోని ముద్దం వారి పల్లె శంఖవరం విలాకు పొలంలోని అగ్రవర్ణాలు చెందిన ఓ నాయకుడు తనకు అధికారము ఉన్నదని దళితులపై కక్షపూరితంగా వ్యవహరించి పూర్వకాలంలో ఉన్న పంట కాలువను బూడిచి రోడ్డును వేయటంతో వీధిని పడ్డ 150 కుటుంబాలు దళితులు వీదనపడ్డామని ప్రజల ఆవేదన. వైసిపి అధికారం ఉన్నప్పుడు పదవులు అడ్డుపెట్టుకొని దళితులపైన కక్ష పూరిత వ్యవహరిస్తూ మా పొలాలకు నీరు ఇవ్వకుండా రోడ్డు వేసి పంటకాలువ ను పూర్చి మా జీవనోపాధికి గండి కొట్టిన ఓ నాయకుడు ఆలాంటి వారి పైన కఠినమైన చర్యలు తీసుకోవాలని అలాగే స్థానిక తహసిల్దార్ కార్యాలయంలో తాసిల్దారు మధురవాణి కి వినతి పత్రం అందజేశారు ఇప్పటికైనా ఉన్నత అధికారులు చొరవ తీసుకొని మా పంట పొలాలకు నీరు అందే విధంగా చర్యలు తీసుకోవాలని ముద్దం వారి పల్లె ఎస్సీ కాలనీ ప్రజలు ఆవేదన వ్యక్తం చేశారు.

# గణేష్ ఉత్సవాలు ప్రశాంతంగా నిర్వహించుకోవాలి

## తగిన సలహాలు, సూచనలు చేసిన సీఐ టి.నరసింహులు



**వేంపల్లె మేజర్‌న్యూస్:** మండల పరిధిలో ఏర్పాటు చేసిన గణేష్ మండపాల వద్ద ఉత్సవాలను ప్రశాంతంగా నిర్వహించుకోవాలని వేంపల్లె సీఐ టి.నరసింహులు అన్నారు. గురువారం ఆయా మండపాల ఉత్సవ కమిటీ సభ్యులకు తగిన సలహాలు సూచనలు చేశారు. నిమజ్జనం సందర్భంలో పలు జాగ్రత్తలను తప్పనిసరి పాటించాలని సూచించారు. అందుకు పోలీస్ సహకారం ఉంటుందని తెలియజేశారు.

# టిడ్కో భవనాలను పరిశీలించిన కమిషనర్



**కడప క్రైమ్, మేజర్‌న్యూస్ :** కడప నగరపాలక సంస్థ కమిషనర్ . మనోజ్ రెడ్డి గురువారం లక్ష్మి నగర్‌లోని టిడ్కో భవనాలను ఇంజనీరింగ్, హార్టికల్చర్, మెప్మా శాఖల అధికారులతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా కమిషనర్ భవనాల పరిసరాలను, రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థను పరిశీలించారు. టిడ్కో గృహాలలోకి వెళ్లి పరిస్థితులను ప్రత్యక్షంగా పరిశీలించారు. సమస్యలపై సంబంధిత అధికారులతో చర్చించి, తక్షణ చర్యలు తీసుకోవాలని వారికి సూచించారు. అలాగే అక్టోబర్ 2వ తేదీ లోపు అసంపూర్తిగా ఉన్న భవనాలను పూర్తిగా మరమ్మతులు చేసి లబ్ధిదారులకు అందించేలా ఏర్పాట్ల చేయాలని అధికారులను ఆదేశించారు.

# ఉల్లాస్- అక్షర ఆంధ్ర కార్యక్రమం పై శిక్షణ కార్యక్రమం

## ఎంపీడీవో కేజియా




**కమలాపురం, మేజర్‌న్యూస్ :** మండల పరిధిలోని ఎం.పీ.డీ.ఓ సభా భవనం నందు అక్షర ఆంధ్రా (ఉల్లాస్) ప్రోగ్రాం మీద వాలంటీర్ టీచర్స్ లకు, వివో ఏ లకు, సీసీలకు గురువారం శిక్షణ కార్యక్రమం నిర్వహించినట్లు ఎంపీడీవో కేజియ తెలిపారు. ఈ కార్యక్రమం ఉద్దేశించి ఎం.పీ.డీ.ఓ, కేజీయా మాట్లాడుతూ..గ్రామీణ పేద మహిళలలకు విద్య నేర్పుట కొరకు స్వచ్ఛందంగా విద్య నేర్పుటకు ముందుకు వచ్చిన వాలంటీర్స్ ను ముందు గా అభినందిచ్చారు. అలాగే సాటి మహిళలకు విద్య నేర్పించడం అనేది మీకు, దేవుడు ఇచ్చిన వరం అని, ప్రతి ఫలం ఆశించకుండా మీ తోటి మహిళలకు విద్య నేర్పి, పేదవారైనా మీ తోటి మహిళల జీవితాల్లో అక్షర వెలుగులు నింపేందుకు కృషి చేస్తుందని అన్నారు.ఎ.పి.యం టి. గంగాధర్ మాట్లాడుతూ.. మండలం లోని గ్రామీణ ప్రాంతంలో వున్న 17 పంచాయతిలో 15 నుండి 55 సంవత్సరాలలోపు వున్న 2636 మంది పేదమహిళలకు ఈ సంవత్సరం విద్య నేర్పించాలి అనే లక్ష్యం ప్రభుత్వం ఇచ్చింది. ఈ లక్ష్యం సాధించుటకు 263 మంది వాలంటీర్స్ ను గుర్తించడం జరిగింది.సంఘాలలో వున్న తన తోటి మహిళలకు వారికి అనుకులమైనా సమయాలలో, అనుకూలమైన ప్రదేశం లో ప్రతి రోజు 1 నుండి 2 గంటలలోపు, సరళ మైన పద్ధతులలో, వారి పరిస్థులకు అనుకూలంగా ముఖ్యముగా ఫండమెంటల్ లీటరసీ,ఫైనాన్సియల్ లీటరసీ, డిజిటల్ లీటరసీ పైన అవగాహన కల్పించి, విద్యను నేర్పించాలని,అలాగే సంఘాలలో వున్న మహిళలకు అక్షరాలు, అంకెలుతో పాటు, పొదుపు, అప్పులు,వడ్డీలు చెల్లింపులు విధానం,మరియు డిజిటల్ చెల్లింపులు, ఫోన్ పే, గూగుల్ పే, పేటియం,భీమ్ అప్ వినియోగించు పద్ధతులపై అవగాహన కల్పించాలని కోరారు. లిఅన్నిధానాలకన్నా విద్యా ధానం గొప్పదని, మనం విద్యను ఎంత ధానం చేస్తే, అంత పెరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్లు వైసుబ్బమ్మ పి విజయ కుమారి , ఉపాధి ఏపీవో పీ పార్థసారథి ,తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన దివ్యాంగుల పెన్షన్లను పునరుద్ధరించండి

## బోగస్ పెన్షన్లపై ఉక్కు పాదం మోపండి - కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు అన్వర్ డిమాండ్



**పోరుమామిళ్ల, మేజర్‌న్యూస్ :** కూటమి ప్రభుత్వానికి దివ్యాంగులపై మానవత్వం, కనికరం లేకుండా వారి పొట్ట కొట్టాలని చూడటం, వికలాంగుల జీవితాల్లో వెలుగులు నింపాల్సింది పోయి చీకటి నింపడం దుర్మార్గం అని పోరుమామిళ్ల కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు అన్వర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. కడప జిల్లా పోరుమామిళ్ల పట్టణంలోని బేస్తవీధిలో నివాసం ఉంటున్న కనమర్ల పూటి నాగరాజు అనే దివ్యాంగుడు రి వెరిఫికేషన్ లో పెన్షన్ కోల్పోయాడు. అన్వర్ అతని ఇంటికి వెళ్లి వారి స్థితిగతులను పరిశీలించడం జరిగింది. అనంతరం ఆయన మాట్లాడుతూ నాగరాజు లాంటి అర్హులైన దివ్యాంగులు రాష్ట్రవ్యాప్తంగా అనేకమంది ఉన్నారని గుర్తు చేశారు. అర్హులైన దివ్యాంగుల పెన్షన్లు తొలగించాలని చూడటం దారుణమని ఆగ్రహం వ్యక్తం చేశారు. అనర్హత పేరుతో 20 ఏళ్ల నుంచి పెన్షన్ తో జీవనం గడుపుతున్న వారికి సైతం రద్దు చేయాలని చూడటం సిగ్గుచేటని ఆయన పేర్కొన్నారు.బోగస్ పెన్షన్లు గుర్తించి తీసివేయడం మంచిదే అన్నారు. నకిలీ వికలాంగుల సర్టిఫికెట్లు పొంది, వారి ముసుగులో అక్రమంగా పెన్షన్లు తీసుకుంటున్న అనర్హులను గుర్తించాలని, అలాగే నకిలీ సర్టిఫికెట్లు ఇస్తున్న వైద్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. కానీ రీ వెరిఫికేషన్ పేరిట అర్హులను సైతం అనర్హులుగా పరిగణించడం పద్ధతి కాదని, నోటీసులు ఇచ్చి తొలగించిన వికలాంగుల పెన్షన్ లలో అర్హులే ఎక్కువ మంది ఉన్నారని ఆయన అన్నారు. అనర్హులుగా గుర్తించిన జాబితాపై మళ్ళీ రీవెరిఫికేషన్ చేసి, అర్హులకు న్యాయం చేసి వెంటనే వారి పెన్షన్లు పునరుద్ధరించాలని ప్రభుత్వానికి ఆయన విజ్ఞప్తి చేశారు.